సంపుటం 11 సంచిక 837 100976 స్థాపితం 1925 రిజిష్టరు నంబరు 45

గోలకొండపత్రిక

20-12-1958 హైదరాబాద్ శనివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయా పైసలు

అంబీస్ తేఫ్. తెనాలి
స్థాపితము-26-5-1958
బ్రాహ్మణ కాఫీ హోటల్
గాంధీ రోడ్
(బాటా కంపెనీ ప్రక్కన)
ఇచ్చట పలహారములన్నియు ఆరోగ్యమునకు భంగం లేకుండా చెన్న కాచిన నేతితో వంట చెరకు సిగపైతయారు చేయబడును.
ప్రో. నాగేంద్రం

ఎయిడెడ్ సెకండరీ పాఠశాలల స్వాధీనం

హైదరాబాద్, డిసెంబర్ 19: దశలవారీగా ఐదుసంవత్సరాలలో రాష్ట్రంలోని ఎయిడెడ్ సెకండరీ పాఠశాలల ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్న అనధికార తీర్మానాన్ని ఆంధ్ర శాసన మండలి నేడు అసంపూర్తిగా చర్చించినది. వచ్చే విద్యా సంవత్సరంనుండి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న తీర్మానం ఎస్. రామకృష్ణయ్య (స్వ) ప్రతిపాదించినది. ఎయిడెడ్ సెకండరీ స్కూళ్ళలో పరిస్థితులు శోచనీయంగాను విద్యాభివృద్ధికి అవరోధంగాను ఉన్నాయి కావున ఈ పాఠశాలల ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుచున్నది.

తెలుగును అధికారభాషగ చేయడంలోగల యిబ్బందులు

నివారణకు తీసుకొనదగు చర్యలపై ప్రత్యేకఅధికారి నియామకం

కౌన్సిల్ ప్రశ్నోత్తరాలు:

అడిషనల్ రెంట్ కంట్రోలర్ల ఏర్పాటు?

ప్రతిపాదనను రెవిన్యూబోర్డు పరిశీలిస్తున్నదట

హైదరాబాద్, డిసెం 19

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసన మండలిలో శ్రీ షేర్వానీ ప్రశ్నకు జవాబిస్తూ హైదరాబాద్ నగరంలో 149 గురు రిజిస్టరయిన హోమియోపాథిక్ ప్రాక్టీషనర్లున్నారనీ, మొత్తంరాష్ట్రంలో వారి సంఖ్య 283 అనీ తెలియజేశారు.

గుడివాడలోని ఆంధ్రహోమియోపతిక్ కళాశాలను మాత్రమే ప్రయివేటుసంస్థనిర్వహిస్తున్నదనీ, ప్రభుత్వం దాన్ని గుర్తించి గ్రాంటులిస్తున్నదనీ అన్నారు. హైదరాబాద్‌లోని రాధాబాయి పాల్నిట్కర్ వైద్యవిద్యా సంస్థ హోమియోపతి సంస్థను నెలకొల్పడానికి ప్రభుత్వం అనుమతించినదని ఆయనన్నారు.

ఇతరులతోబాటు హోమియో వైద్యుల రిజిస్ట్రేషన్ కూడ 1957లో నిలిపివేయబడిందని, తరువాత మళ్ళీ ప్రారంభించబడిందనీ ఆయనన్నారు. ఉభయ ప్రాంతాల చట్టాల విలీనీకరణకు యింకా సమయం పట్టవచ్చును గనుక రిజిస్ట్రేషన్‌ను మళ్ళీ ప్రారంభించాలని భారత వైద్యబోర్డు నిర్ణయించినదని-

శ్రీ ఎం-వి- కృష్ణారెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ ఉయ అసుపత్రులలో సివిల్ సర్జన్ పదవికి అభ్యర్థి ఎం-బి-బి-ఎస్- మరియు ఎం-డి- మరియు టి-డి-డి- డిప్లొమాను పొంది ఉండాలన్నారు-

కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీ పి-వి- రమణ ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్రప్రాంతంలో 121 ప్లేడీ యూనియన్లున్నవన్నారు-

శ్రీ షేర్వానీకి ముఖ్యమంత్రిజవాబిస్తూ హైదరాబాదులో 1,25,740 నికింద్రాబాదులో 13,434 యిండ్లున్నవన్నారు-

రెంట్ కంట్రోలర్‌కు వచ్చేకేసులు పెరగడంవలన అడిషనల్ రెంట్ కంట్రోలర్లను నియమించాలనే ప్రతిపాదనను రెవిన్యూబోర్డు పరిశీలిస్తున్నదని ఆయనన్నారు-

ఆర్థికమంత్రి శ్రీడి-వి- సుబ్బశాస్త్రి ప్రశ్నకు జవాబిస్తూ అకౌంటెంట్ జనరల్ ప్రతి అంశానికి ప్రత్యేకా, ప్రత్యేకేతర అకౌంట్లను ప్రత్యేకంగా ఉంచడం లేదన్నారు- ఆ విధముగా ప్రత్యేకా ఖర్చు మామూలు ఖర్చుతో మిశ్రమం చేయబడుతున్నది- [ఎ-ఎన్-ఎస్-]

ఆరునెలల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తి

శాసనసభలో మంత్రి సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, డిసెం 19

రాష్ట్రంలోగల సుమారు 18 వేల పంచాయతీ బోర్డులకు వచ్చే సంవత్సరము ఎన్నికలుజరపాలని రాష్ట్రప్రభుత్వము నిర్ణయించినదని స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ సంజీవయ్య నేడు రాష్ట్రశాసనసభలో శ్రీ బి.వి. శివయ్య[కాం] తెచ్చిన ప్రతిపాదనపై ప్రకటించారు.

ఆంధ్రలోని 10 వేల పంచాయతీలకు 1959 ఏప్రిల్-జూన్‌ల మధ్య, తెలంగాణలోని 8 వేల పంచాయతీలకు జనవరి-మార్చిలమధ్య ఎన్నికలు జరుగుతాయనీ, ఆరు నెలలలో అన్నీ యేర్పాటవుతాయనీ మంత్రిలన్నారు

ప్రస్తుత మూడేండ్లనుండి పంచాయతీల గడువును అయిదేండ్లకు పొడిగించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం తీవ్రముగా పరిశీలిస్తున్నదని శ్రీ సంజీవయ్య అన్నారు.

ఉభయ ప్రాంతాల పంచాయతీ చట్టాల్ని సమీకరిస్తూ త్వరలో ప్రతిపాదింపబడే బిల్లులో ఈఅంశం చేర్చబడవచ్చునన్నారు. [పి-టి-ఐ]

గీతాప్రచారకసంఘ ఆధ్వర్యమున శ్రీ శిష్టా సుబ్బారావుగారు ఈ నెల 21 నుండి ప్రతి ఆదివారము పగలు గం॥ 12 లగాయతు 1-30 వరకు శ్రీమద్భగవద్గీత ఉపన్యాసరూపమున సికింద్రాబాదు మార్కెట్ విధిలోని జూలూరిభవనమున పాఠము చెప్పగలరు. తొలినాటి కార్యక్రమము గౌరవనీయులైన శ్రీ అనగాని భగవంతరావుగారి అధ్యక్షతనజరుగగలదు.

వివరాలు ఇవి:

ఉదయము 9-00 పతాకోత్సవము, 9-15 గీతా, గో, గోపాల కృష్ణుల పూజలు, 10-00 గీతాపారాయణము॥ సౌ॥ శ్రీ శాంత. సాయంత్రము 3-00 శ్రీమద్భగవద్గీతాప్రవచనము. శ్రీ శిష్టా సుబ్బారావు గారు, 4-30 బహిరంగసభ, అధ్యక్షులు గౌ॥ శ్రీఅనగాని భగవంతరావు నివేదిక: కార్యదర్శి ఉపన్యాసములు: శిష్టా సుబ్బారావు గారు, కల్లూరి వీరభద్ర శాస్త్రిగారు, పైడి లక్ష్మయ్యగారు (కమిషనరు దేవాదాయ శాఖ).

సమితి ప్రదర్శనలవిరమణ

న్యూఢిల్లీ, డిసెం 19

నిన్న ఉదయం పార్లమెంటు ప్రధాన ద్వారం వద్ద 16 వందల సంయుక్త మహారాష్ట్ర బాలంటీర్లచే ప్రారంభింపబడినబైఠాయింపు ప్రదర్శనలు ఈరోజుసాయంత్రం 5 గంటలకు ముగిసినవి.

ప్రదర్శకులు మహారాష్ట్రఏకభాషా రాష్ట్ర నిర్మాణాన్ని కోరుతూ ఊరేగింపు రూపంగా వెళ్ళిపోయినారు. వీరు తమ బైఠాయింపు ప్రదర్శనల విరమించే ముందు ఒక సమావేశాన్ని జరిపారు. అందుసంయుక్తమహారాష్ట్ర సమితి కార్యదర్శి ఎస్. ఎమ్ జోషి ప్రసంగించారు. ఈ ప్రదర్శనల ఏకైక్యతతో ఏర్పాటు చేయనైనదో ఆ అశయం పూర్తి అయినదని ప్రజలకు ముఖ్యంగా పార్లమెంటు సభ్యులకు మహారాష్ట్రప్రజల వాంఛితంనివేదించబడినదని వివరించారు.

పూర్వజాగీరు ప్రాంతాలశిస్తుబకాయాలు

అక్రమమైన వానిని కొట్టివేయు మిగతావానిపై కొంతరెమిషన్ ఇవ్వ నిర్ణయం

హైదరాబాదు, డిసెం 19

జాగీర్ల రద్దు సందర్భంగా వానినుండి వసూలు కాకుండా ఉన్నట్టి అక్రమ లేక అనధికారికమైన పన్నుల బకాయాల నన్నింటిని కొట్టివేయ ప్రభుత్వం నిర్ణయించినదని నేడు శాసనమండలిలో రెవెన్యూమంత్రి కళా వెంకటరావుగారు వెల్లడి చేశారు.

ఇక ఈ ప్రాంతాలనుండి వసూలు కావలసిన ఇతర పన్నుల విషయంలో గూడా కొంత శాతం రెమిషన్ ఇచ్చుటకు మిగతా మొత్తాన్ని వాయిదాల పద్ధతిపై వసూలుచేయుటకు ప్రభుత్వం నిర్ణయించినదని వీరు సూచించారు. ప్రభుత్వం ఇంకా ఈ నిర్ణయాల అమలుకు ఉత్తర్వులుజారీచేయవలసిఉన్నది.

ఆరుట్లలక్ష్మీనరసింహారెడ్డి(కమ్యూ) పూర్వ జాగీరు ప్రాంతాల రైతులనుండి వసూలు కావలసిన రెవెన్యూ బకాయాలకొట్టివేయాలని ఆరోజుల్లో జాగీర్దార్లు వారిపైఅక్రమంగాపన్నులు వేసి పెద్ద మొత్తాలలో బకాయాలు చూపారని ఒక అనధికారతీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ తీర్మానం శాసన మండలి ప్రోసీడేసినది. దీనిపై జరిగిన చర్చసందర్భంగా రెవెన్యూమంత్రి పై అంశాన్ని వెల్లడి చేశారు.

భూమి శిస్తు సంస్కరణ కమిటి త్వరలో తన పని పూర్తి చేయగలదని అన్నిప్రాంతాలలో ఒకేతీరు శిస్తురేట్లు ప్రవేశ పెట్టబడగలవని రెవెన్యూ మంత్రి తెలిపారు. .....

పులితో పోరాడి యమపురికంపిన రైతుబిడ్డ

కలకత్తా, డిసెంబర్ 19

అయిదుఅడుగుల పొడవుగల చిరుతపులితో 25 సంవత్సరాల వయస్సు గల రైతు సయ్యద్ అలమల్లిక్ పోరాడిచంపివేశాడు ఈపులి కలకత్తాకు నూరుమైళ్ళ దూరంలో గల విష్ణుపూర్‌లోని ఒక తోటతో ప్రవేశించి అందు ఆడుకుంటున్న ఇరువురు బాలకుల గాయపరచినది. ఆ పిల్లల అరుపును విని మల్లిక్ పరుగెత్తుకొంటూ వెళ్లగా చిరుతపులి వారిని వెన్నాడుచుండటము కాన్పించినది. ఈతను వెంటనే దాని పై పడి చేతులతో నే పోరాడి చంపివేశాడు. మల్లిక్ పులివల్ల కలిగిన గాయాలతో కలకత్తాకు తేబడి మెడికల్ కాలేజి ఆసుపత్రిలో చేర్చబడినాడు.

నగరానికి ఎయిర్ మార్షల్ ముఖర్జీరాక

హైదరాబాదు, డిసెం 18

చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ మార్షల్ ఎస్. ముఖర్జీ హరి సతీమణి నేటిమధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. నేటిసాయంత్రం స్థానిక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ప్లయిట్ కెడెట్లు ఒక వినోద కార్యక్రమాన్ని వీరికాకసందర్భంగా ప్రదర్శించారు.

అధికార భాషా తీర్మానంపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 19

తెలుగును రాష్ట్ర అధికార భాషగా చేయుటకు తీసుకొనవలసిన వివిధాంశాల గూర్చి నివేదించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేకాధికారిని నియమించగలదని నేడు ముఖ్య మంత్రి నీలం సంజీవరెడ్డి శాసన సభలో సూచించారు.

కేంద్రసోషలిస్టు పార్టికి బెదరింపు

ఆంధ్రప్రదేశ్ యూనిట్ విడివడి పోగలదని

హైదరాబాదు, డిసెం 19

కేంద్ర సోషలిస్టుపార్టీ పి. వి జి. రాజు ఎం. పి, బిపిన్ పాల్‌దాస్, బి. ఎస్. మహాదేవసింగ్‌ల పార్టీ నుండి బహిష్కరింప పట్టుబట్టినచో సోషలిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ యూనిట్ కేంద్ర సంస్థ నుండి విడివడిపోగలదని నేడు హెచ్చరిక చేయబడినది.

.....

నాగపూరు పార్లమెంటరీ నియోజక వర్గం ఉపఎన్నిక

నాగపూర్, డిసెం 19

నాగపూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో శ్రీమతిఅనసూయాబాయి కాలే మృతివలన ఏర్పడిన కాలిని పూరించడానికి జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా వీహారు మాజీ గవర్నర్ శ్రీ ఎం. ఎస్. అనీ నిర్ణయించబడినారు.

రాష్ట్ర అధికార భాషగా తెలుగును చేస్తూ ప్రభుత్వం వెంటనే శాసనాన్ని చేయాలని ప్రభుత్వం అన్ని శాఖలకు సౌలభ్యాన్ని బట్టి క్రమంగా తెలుగును విస్తరింపచేయాలని ఉద్దూకు తగు రక్షణ ఇవ్వాలని కోరుతూ ప్రవేశ పెట్టబడిన అనధికార తీర్మానంపై ముఖ్యమంత్రి వివరించిన తీర్మానంలోని అంశాలతో తాము ఏకీభవిస్తున్నామని కాని తెలుగును అధికారభాషగా స్వీకరించడంలోగల ఇబ్బందుల గమనించాలని ఆలిండియా సర్వీసుకు చెందిన అధికారులు గూడా మనరాష్ట్రంలో ఉన్నారని సభ్యులు గ్రహించాలని వారిలో తెలుగు రానివారు గూడా ఉన్నారని సూచించారు.

పూర్వ హైదరాబాదు రాష్ట్రానికి చెందిన ఇట్టి ఉద్యోగులలో చాలమంది తెలుగురాని హిందువులు ముస్లిములు. వీరి ఇబ్బందు గూడా ఆలోచించాలని ఒకే రాత్రిలో వీరు తెలుగులో ప్రావీణ్యాన్ని సంపాదించలేరని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలందు తెలుగువారు కానివారుగూడా ఉన్నారని వారికి ఈ రాష్ట్రంలో స్థానం లేదని మనము చెప్పజాలమని వివరించారువీరు. వారు తెల్గు నేర్చుకొనడానికి తగు వ్యవధిని ఇవ్వాలి. తెలుగును వెంటనే ప్రభుత్వ అధికార భాషగా ప్రవేశ పెట్టడంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి గూడా.

ఈ తీర్మాన ప్రతిపాదకులు దీనిని గూర్చి చిక్కువ పట్టుదల చేయగూడదని ప్రభుత్వమే ఈ సందర్భంగా తగు చర్యలుతీసుకొనగలదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య దీని ఉపసంహరించుకొన్నారు ప్రభుత్వం త్వరగా ప్రస్తుత అధికారభాష అయిన ఇంగ్లీషును తీసివేసి దానిస్థానే తెలుగు ప్రవేశ పెట్టాలని కోరారు. ప్రభుత్వం దీనిని అధికార భాషగా ప్రవేశ పెట్టడంలో ఎదుర్కొని రావలసి ఉండగల దని చెప్పే ఇబ్బందుల సులభంగా పరిష్కరించుకొనవచ్చునని అన్నారు.

.....

పోలీసు కస్టడీలో వ్యక్తిమరణం

అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రతిపాదన

హైదరాబాద్, డిసెం 19

పోలీసు కస్టడీలో నున్న కంసాలిసత్తయ్య అనువాని మరణంపై శ్రీ కె. రామచంద్రారెడ్డి శ్రీ బొమ్మగాని ధర్మభిక్షం (కమ్యూ) ప్రతిపాదించ గోరిన వాయిదా తీర్మానాన్ని నేడు శాసనసభలో స్పీకర్ శ్రీ కాళేశ్వర రావు ప్రతిపాదించారు.

సత్తయ్యను పోలీసులు గత 10వ తేదీన హైదరాబాదులో అరెస్టుచేసి నల్లగొండ జిల్లాకు తీసుకొని వెళ్ళి హింసించారనీ, ఫలితంగా అతడు చనిపోయాడనీ శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

సత్తయ్య గుండె జబ్బుతో మరణించినట్లు పోలీసు నివేదికలో పేర్కొనబడిందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రకటించారు.

స్పీకర్ తీర్మానానికి అనుమతి నిరాకరిస్తూ ప్రభుత్వంలోపం లేదనీ,అయినా సబ్ డివిజనల్ మేజిస్ట్రేటును నియమించి తగు విచారణ జరిపించారనీ అన్నారు.

బోధన్‌లో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ

యంత్రాల సరఫరాకు పశ్చిమజర్మనీ సంస్థతో సంప్రతింపులు జరుగుతున్నవని రాజ్యసభలో శ్రీ షా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 19

పరిశ్రమలమంత్రి శ్రీమనుభాయిషా రాజ్యసభలో శ్రీమతి సీతా యుద్ధవీర్ ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని బోధన్ (నిజామాబాద్ జిల్లా) లో ప్రభుత్వరంగంలో ఒక న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీని ప్రారంభించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

ఈవిషయమై యంత్రాల సరఫరాకు పశ్చిమ జర్మనీ సంస్థతో సంప్రతింపులు జరుగుతున్నవి. తాను యిటీవల పశ్చిమ జర్మనీకి వెళ్ళి జరిపిన చర్చల ఫలితంగా కొత్త ఫ్యాక్టరీ స్థాపన విషయమై పరిస్థితి ఆశాజనకంగాఉందన్నారు.

భారతదేశంలో పుష్కలంగా లభించే చెరకుపిప్పినుండి న్యూస్ ప్రింటు [పత్రికలు ముద్రించబడేకాగితం] తయారు చేయడానికి పశ్చిమ జర్మనీలోని ఆసంస్థ ఒక పద్ధతిని రూపొందించినదని ఆయనన్నారు. రు. 6 కోట్ల ఖర్చు అంచనావేయబడింది ఏటా 30,000 టన్నులన్యూస్ ప్రింటు ఉత్పత్తి అవుతుంది.

దేశంలోని ప్రస్తుత ఏకైక న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ [నేపా]ఏటా25,000 టన్నులవరకూ తయారుచేస్తున్నది. కాని దేశానికి 85,000 టన్నులు కావాలి. ద్వితీయ ప్రణాళికా కాలంలోనే రోజుకు 100 టన్నుల ఉత్పత్తి చేసే రెండు మూడుఫ్యాక్టరీలను నెలకొల్పాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయనన్నారు.

పథారియావద్ద మళ్లీ పాక్ కాల్పులు

అకారణంగా నాల్గు గంటలసేపు అనేకరౌండ్ల ప్రయోగం

కరీంగంజ్, డిసెం 19

పథారియా సరిహద్దులో పాకిస్థాన్ నిన్నకూడ కాల్పులు కొనసాగించిన విషయమై నేడు కరీంగంజికి చేరిన అధికార సమాచారము ప్రకారం యిక్కడికి 30 మైళ్ళ దూరంలోగల దైనెచెర్రవద్ద డ్యూటీలోనున్న భారత సరిహద్దురక్షణ పోలీసులపై ఆకాల్పులు సాగించబడినట్లు తెలుస్తున్నది.

పథారియావద్ద కూడ కాల్పులు జరిగినట్లు గతరాత్రి టిల్లాంగ్ నుండి అధికారికంగా సమాచారం చేరింది.

దైనెచెర్రవద్ద పాకిస్థాన్ సాయుధ దళంవారు భారతసరిహద్దుపై అనేక రౌండ్లు కాల్చారు. అకారణంగా నాలుగు గంటల పాటు ఈ కాల్పులు కొనసాగినవి. అయితే ఎవరూ గాయపడలేదు.

కరీంగంజి డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు దర్యాప్తునిమిత్తం నేడు పథారియా కొండలకు బయలుదేరి వెళ్ళారు.

21-12-58 తేది ఆదివారము

సికింద్రాబాద్ నాలాబజారులో శ్రీ లక్ష్మీనృసింహాస్వామి ఆలయమునందు ఉదయము 10-30 నుండి వైకుంఠ ఏకాదశి ఉత్సవము జరుగ గలదు.

ఇండియాలో నియంత్రుత్వం నెలకొనే ప్రమాదంలేదు

టెలివిజన్ ఇంటర్వ్యూలో నెహ్రూ స్పష్టీకరణ

లండన్, డిసెంబరు 19

ప్రధాని నెహ్రూ గతరాత్రి ప్రసారమైన ఒక టెలివిజన్ యింటర్వ్యూలో భారత దేశములో ఎట్టివిధమైన నియంత్రుత్వమూ వచ్చే అవకాశంలేదని స్పష్టపరిచారు.

ఆసియాలో సైనిక నియంత్రుత్వం గురించిన ప్రశ్నకు జవాబిస్తూ భారత దేశంలో అట్టి ప్రమాదంలేదని భారత ప్రధాని స్పష్టపరిచారు.

చైనా నేపాల్ ద్వారా భారత దేశంపై దాడిచేసే అవకాశమున్నదా అని ప్రశ్నించగా అలాంటి దేమీ లేదని ప్రధానిఅన్నారు- ఈవిషయమై రక్షణకు ఉత్తమపద్ధతిమైత్రి-ఎన్నోవిధాలచైనాతో భిన్నించినా భారతదేశం ఆ దేశంతో స్నేహంగా ఉంది.

భారతదేశం కమ్యూనిజం ప్రభావానికి వచ్చే అవకాశాన్ని గురించి ప్రశ్నించగా భావాలను భావాలతోనే ఎదుర్కోవాలని నెహ్రూ అన్నారు- భారత ప్రజలకు వారి ప్రభుత్వంపట్ల అసంతృప్తి జనిస్తే ప్రజాస్వామ్య పద్ధతులో దాన్ని మార్చుకోవచ్చునని ఆయనన్నారు-

భారత ప్రజలు ఎన్నికలకు అలవాటుపడినారు- ప్రభుత్వాలను మార్చడానికి మరో మార్గం గురించి వారు ఆలోచించరు-

ఏభయి సంవత్సరాల స్వాతంత్ర్య సమరం అనంతరమే భారతదేశం స్వాతంత్ర్యాన్ని సాధించిన విషయాన్ని జ్ఞాపకముంచుకోవాలని నెహ్రూ అన్నారు- భారతదేశం క్రమశిక్షణలో పేరుగాంచినది- పరిశ్రమల్ని అభివృద్ధి పరుచుకొంటున్నది- విశ్వాసంతో భవిష్యత్తుకు సాగుతున్నది-

సోషలిస్టుపార్టీనుండి శ్రీ పి.వి.జి. రాజు ప్రభృతుల ఉద్వాసన

వీరు విచ్ఛిన్న కారకులని ప్రధాన కార్యదర్శి ఆరోపణ

హైదరాబాద్, డిసెంబరు 19

పార్టీనుండి శ్రీ పి.వి జి. రాజు, బిపిన్ పాల్‌దాస్, బి.ఎస్. మహాదేవ సింగ్‌లు పి ఎస్ పి. సోషలిస్టుపార్టీల విలీనీకరణకు సంప్రదింపుల జరుపమని బహిరంగంగా ప్రకటించాలని లేనిచో వారిని పార్టీనుండి వెంటనే బహిష్కరించాలని సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి పార్టీ కంట్రోల్ కమిషనును కోరాడు.

పార్టీ పరిధిలో ప్రతి ఒక్క సభ్యునికి పూర్తి భావప్రకటన స్వాతంత్ర్యం కలదు. కాని వీరు షెర్ గటిలో జరిగిన గత సోషలిస్టుపార్టీ మహాసభ ఇట్టి విలీనీకరణకు వ్యతిరేకతను స్పష్టముగా ప్రకటించి ఉన్నా వీరు సంప్రదింపుల కమిటీ అని ఒక దానిని ఏర్పరచి విలీనీకరణకు సంప్రదింపుల జరుపుచుండటం కూడదని అందువల్ల వీరు సంస్థనుండి బహిష్కరణకు అర్హులని ఈ పార్టీ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఖాదీ గ్రామపరిశ్రమల బోర్డు బిల్లు

రాష్ట్రశాసన మండలి ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 19

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఖాదీ మరియు గ్రామపరిశ్రమలబోర్డుబిల్లును నిన్న ఆమోదించినది. ఆర్డినెన్స్‌స్థానే ప్రవేశపెట్టబడిన ఈబిల్లుక్రింద ఏర్పరచబడు బోర్డు అధికారాలు తొలుత ఆంధ్ర ప్రాంతంవరకు మాత్రమే పరిమితమై ఉండి తెలంగాణా ప్రాంతములో పనిచేస్తున్న హైదరాబాద్ ఖాదీ మరియు గ్రామపరిశ్రమలబోర్డు రద్దుచేయబడిన తర్వాత ఈప్రాంతానికి గూడా విస్తరింప చేయబడగలదు.

ఈబిల్లుపై జరిగిన చర్చసందర్భంగా చిన్నతరహా పరిశ్రమల మంత్రి భూమిపై ఒత్తిడిని తగ్గించుటకు నిరుద్యోగ నివారణకు కుటీరపరిశ్రమల అభివృద్ధిపరచవలసిన ఆవశ్యకతను వివరించారు. జపాన్‌లో కుటీరపరిశ్రమల నిర్వహణ విధానాల పరిశీలనకుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇక్కడినుండి ఒక జట్టును జపాన్‌కు పంపవలసినదిగా కేంద్రాన్ని కోరినదని తెలిపారు. —

ఇండియను బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

మద్రాసు, డిసెం 19

ఆంధ్రప్రదేశ్‌లోని ఇండియన్ బ్యాంక్ ఉద్యోగులు కొందరికి సంజాయిషీ నోటీసులు యిచ్చినందుకు, తమ డిమాండ్లను ఆమోదించనందుకు నిరసనగా మద్రాసు, కలకత్తా, బొంబాయి, ఢిల్లీలలోని ఇండియన్ బ్యాంక్ గుమస్తాలు, తదితర ఉద్యోగులు నిన్న లాంఛన ప్రాయంగా సమ్మె చేశారు. 23 బ్రాంచీలకు చెందిన 800 మంది ఉద్యోగులు పనిలోకివెళ్ళలేదు- .....

భూముల స్వాధీనపు బిల్లు

రాష్ట్రశాసనమండలి ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 19

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఆమోదం రెవిన్యూమంత్రి శ్రీ కళావెంకటరావు ప్రతిపాదించిన భూముల స్వాధీనపు బిల్లు 1958ని నిన్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఆమోదించినది.

ఈబిల్లు అవసర కార్యములకై 24 గంటల నోటీసుతో ప్రభుత్వమునకు భూముల స్వాధీనము చేసుకొనే అధికారాన్ని ఇస్తున్నది. భూముల స్వాధీనమునుగూర్చి లాకమిషన్ సూచించు పద్ధతిలో పూర్తి దేశమందు ఒకే విధమయిన నిబంధనలు ఉండునట్లు త్వరలో ఒక సమగ్రశాసనం రూపొందింపబడగలదని రెవిన్యూమంత్రి ఈ బిల్లుపై జరిగిన చర్చసందర్భంగా వెల్లడిచేశారు.

స్వదేశానికి రాష్ట్రపతి డాక్టర్ ప్రసాద్ చేరిక

విజయవంతంగా మలయా - ఇండోనీషియాల పర్యటన ముగింపు

కలకత్తా, డిసెం 19

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మలయా, ఇండోనీషియాల 14రోజులు పర్యటించి ఈ సాయంత్రం రాజహంస విమానంలో కలకత్తాకు విచ్చేశారు

డమ్ డమ్ విమానాశ్రయానికి భారతాధ్యక్షుని విమానం సాయంత్రం 5-5 నిముషాలకు చేరుకున్నది. పశ్చిమ బెంగాల్ గవర్నర్ మిస్ పద్మజా నాయుడు ముఖ్య మంత్రి డాక్టర్ బి.సి. రాయ్ పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. ఎన్. రే డాక్టర్ ప్రసాదుకు స్వాగతం చెప్పారు. ఎస్.ఎన్.రే కలకత్తా పరిధ్ ఎన్.సి రాయ్‌ను మేయర్ త్రిగుణ సేన్‌ను రాష్ట్ర మంత్రిమండలి సభ్యులను రాష్ట్ర ఎగువ దిగువ సభల అధ్యక్షులను రాష్ట్రపతికి పరిచయం చేశారు.

మలయా ఇండోనీషియాల నుండి తిరిగివస్తూ రాష్ట్రపతి నేటి మధ్యాహ్నం రంగూన్‌లో ఒక గంటసేపు ఆగారు. బర్మా ప్రధాని జనరల్ నీవిన్, ఉప ప్రధాని యుథెన్ మాంగ్ బర్మాలోని భారతరాయబారి లాల్ జి మెహరోత్రా ఇతర దౌత్య ప్రతినిధులు విమానాశ్రయంలో భారతాధ్యక్షునికి స్వాగతం చెప్పారు. రాష్ట్రపతి రంగూన్ నుండి బయలుదేరేముందు రంగూన్‌లోని భారతీయ ప్రతినిధులను కలుసుకొన్నారు.

నేటి ఉదయం సింగపూర్ విమానాశ్రయంలో తమను సందర్శించుటకు వచ్చిన వేలాది భారతీయులకు సిసలైన సింగపూర్ పౌరులుగా వ్యవహరించాలని భారతదేశ కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింప చేయాలని సలహా ఇచ్చారు. సింగపూర్ విమానాశ్రయంలో డాక్టర్ ప్రసాద్ ఒక గంట సేపు ఆగారు.

రాష్ట్రపతి రేపు ఢిల్లీకి వెళ్ళుతారు. వీరికి ఢిల్లీ విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రధాని లోకసభ స్పీకర్ కేంద్ర మంత్రులు ఢిల్లీ మేయర్ స్వాగతం చెప్పగలరు.

.....

రెండవ ప్రణాళికా కాలంలో విధించబడినపన్నులు

రాష్ట్ర ప్రభుత్వానికి రు. 20.4 కోట్ల ఆదాయం ఉండగలదని అంచనా

హైదరాబాద్, డిసెం 19

రెండవ ప్రణాళికా కాలంలో ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రవేశ పెట్టబడిన క్రొత్తపన్నులవల్ల రు. 20.4 కోట్ల ఆదాయం ఉండగలదని అంచనావేయబడినదని రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలములో సేకరించవలసిన మొత్తం రు 96 కోట్లని నేడు శాసన మండలిలో తిక్కన పూర్వకంగా ఒక ప్రశ్నకు ఆర్థిక మంత్రి సమాధానమిచ్చారు.

స్థానికాభివృద్ధి పనులకుగాను వివిధ జిల్లాలకు రు 49.72 లక్షలు మంజూరు చేయబడినవని ఇంకు రు.48.94 లక్షలు వ్యయ పరచబడినవని ఉపయోగింపబడకుండా నష్టమైన మొత్తం రు. 77 వేలని ఆర్థిక మంత్రి మరో ప్రశ్నకు సమాధాన మిచ్చారు. ఈఏడు స్థానికాభివృద్ధి పనులకై కేటాయింపబడిన మొత్తం రు. 85.85 లక్షలు.

....—

పూనా మేయర్‌గా ప్రజాసోషలిస్టు ఎన్నిక

పూనా, డిసెం 19

పూనా మేయర్‌గా శ్రీ ఆర్.వి. తెలంగ్ (ప్రజాసోషలిస్టు)నిన్న సాయంత్రము ఎన్నుకొబడినాడు. సంయుక్త మహారాష్ట్ర సమితి అభ్యర్థి అయిన మేయర్‌కు శ్రీ వి.వి. పాటిల్ [స్వ-కాంగ్రెసు] కు పోటీ జరగగా 39-24 ఓట్లతో ఆయన గెలుపొందారు.

భువనగిరిలో ఆంధ్రాభ్యుదయోత్సవములు

జనవరి 17, 18, 19, 20 తేదీలలో

భువనగిరి, డిసెం 18

భువనగిరి పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ తుమ్మల వెంకట్రావు పాత్రికేయులకు వ్రాస్తున్నారు:

"మానవుని జీవిత వ్యవస్థలోగల ప్రధానాంశములలో కళ కూడా ఒక ప్రధానాంశమని, యుగయుగాలుగా, చరిత్రలు శాస్త్రాలు శోధిస్తున్నప్పటికి, సాదృశ్యముగా మనమెరింగిన విషయమే కళ అనంతమైనది- కళ మానవునకు విజ్ఞాన పిపాసను కల్గిస్తుంది- అదేకాదు జీవిత బాటకు ఇది యొక రాచబాట-

పది ఎట్లున్నను మనభారతావనిలో తెలుగువాడు కళా రంగంలో కొంత వెనుకంజనేయున్నది- కావున మనము కూడా సాహిత్య వైజ్ఞానిక, నృత్య నాటక, మొదలుగాగల కళాభిరుచిని పొందుటకు కృత నిశ్చయులమవ్వాలి-

పై కారణముల దృష్టితో మన జిల్లాలోని కళాభిమానులమంతా ఐక్యమై "కళా వేదిక"ను సృష్టించి, సాహితీ వేత్తలను, ప్రఖ్యాత కళాకారుల నాహ్వానించి వాలుగు రోజులు వరుసగా నాటకములు, నృత్యములు, బుర్రకథలు,విచిత్ర వేషాలు, శాస్త్రీయ సంగీతము, సాహిత్యోపన్యాసములు జరుపుటకు నిశ్చయించబడినది.

కళాకారుల నాహ్వానించుటతో మన ఉద్దేశం పూర్తికాదు- మన జిల్లాలో "నివురుగప్పిన నిప్పువోలె" అణగారిన జీవితాలతో ఎంతోమంది కళాకారులు, తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుటకు తగిన అవకాశము, సహకారము, పోషకత్వము లేని కారణమున "కళ" పతనావస్థలో నున్నది- యిట్టితరిని జిల్లాలోని కళాకారులందరు ఒక్కవేదికపై కలుసుకొని పరిచయాన్ని, పరస్పర మైత్రిని పెంపొందించుకొని, కళా వెలుగు కాగడాతో పురోగమించి నవకళా క్రాంతిని సృష్టించుకోవాలన్న భావనయే మా ముఖ్యోద్దేశ్యమై యున్నది-

.....

రైతులకు కొత్త సౌకర్యం

హైద్రాబాద్, డిసెం 19

రైతు వరద కట్టలు నిర్మించటానికి పూనుకుంటే వ్యవసాయ శాఖవారు భూమి సర్వేచేసి సాంకేతిక సలహా అందించాలని నల్లగొండ జిల్లా సెమినార్‌లో సూచించబడింది. భూసార రక్షణ పథకాల క్రింద పనిచేస్తున్న నిబ్బందిని దీనికి వినియోగించాలని ప్రభుత్వం ఆదేశించింది. వారు తమ పనుకు భంగంలేకుండా, రైతులకు ప్లానులు అంచనాలుతయారుచేసి, సాంకేతిక సలహాయిస్తారు. రైతు తన సొంత ఖర్చుతో కట్టలు నిర్మించదలచినప్పుడే యీవిధమైన సహాయం జరుగుతుంది.

.....

బాలచెర్వు సాంఘిక సంక్షేమ ప్రాజెక్టు కేంద్రం

గవర్నరు శ్రీ సచార్ సందర్శన

విశాఖపట్నం, డిసెం 19

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ విశాఖ జిల్లా కలెక్టరు వెంటరాగా డిసెంబరు 14 వ తేదీన బాలచెరువులోని సాంఘిక సంక్షేమ ప్రాజెక్టు కేంద్రాన్ని సందర్శించారు. రాష్ట్ర సాంఘికసంక్షేమ బోర్డు సభ్యురాలు శ్రీమతి డి. సరస్వతీదేవి, జిల్లా ప్రాజెక్టు నిర్వహణ సంఘం అధ్యక్షురాలు శ్రీ మతి టి. ఇందిరాదేవి, ప్రధాన అర్హనైఅర్జులుకుమారి హేమలత, సుశీదేవి ప్రభృతులు గవర్నరుకు స్వాగతమిచ్చారు. స్థానిక కమిటీ సభ్యులను గవర్నరుకు పరిచయం చేసిన తర్వాత ఆయన ప్రసూతి కేంద్రం పరిశీలించారు.

బాలచెరువు గ్రామం గణితి కమ్యూనిటీ బ్లాకులో వుంది. గ్రామంలో సభలో ప్రసంగిస్తూ యిటువంటి ప్రాజెక్టుల ప్రధానోద్దేశం గ్రామసీమలలోని మహిళలనుఉన్నత స్థాయికి కొనిరావటమేనని గవర్నరు పేర్కొన్నారు. సంఘ సేవకులు గురుతర బాధ్యతలు వహించవలసి వుంటుందనీ సత్ఫలితాలు సాధించవలసి వుంటుందనీ, ఆరోగ్య పారిశుద్ధ్య విషయాలకు గ్రామ ప్రాంతాలలో ప్రాధాన్యం యివ్వాలనీ, పిల్లలను మంచి పద్ధతులలో పెంచాలనీ గవర్నరు ఉద్బోధించారు.

వెంటనే కొనండి

అందమైన కాశ్మీర్ షావల్ మరియు 5 ఫాన్ చెన్ కలములు రు. 8/- మాత్రమే లభించును. కేటలాగులకు నేడే వ్రాయండి:

Kashmir Silk House, (G.P) 35, Hamam Street, BOMBAY-1.

విళంబి సం॥ మార్గశిర శు॥ దశమి రా 11-48 రేవతి ప 1-26 వర్జ్యం లేదు (శాలివాహన శకము: 29-9-1880) 1958 డిసెంబరు 20 శనివారము.

సత్వగుణము

"సత్వగుణము మనలను జ్ఞానమువైపుకు తీసుకొనివెళ్ళగలదు కనుక అది తారక గుణమ నిపించుకొనుచున్నది. అయితేఆత్మ యొక్క స్వభావ రూపమగు జ్ఞానము ఒక వస్తువనియు, జ్ఞానముయొక్క ప్రక్రియమగు బుద్ధివేరొక వస్తువనియు గుర్తించవలెను.

-- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 డిసెంబర్ 20 శనివారము

తెలంగాణ గ్రామోద్యోగుల సమస్యలు

తెలంగాణలో గ్రామోద్యోగులకు కొన్ని ప్రత్యేకమైన సమస్యలు కలవు. వేతనాలు, అలవెన్సులు, ఇతరసౌకర్యాలకు సంబంధించిన యీ సమస్యలను సాధ్యమైనంత త్వరగాను, సంతృప్తికరముగాను పరిష్కరించవలసిన ఆవశ్యకతకలదు. తెలంగాణగ్రామోద్యోగుల సంఘము యీ విషయమై రెండుసంవత్సరాలనుండి కృషి గావించుచున్నది. ఈ రెండుసంవత్సరాలలో యీ సంఘము రెండు మూడు సభలు గావించి, తమ కోరికలను తీర్మానాల రూపకముగా వెల్లడిచేసి యున్నది. ఈ సభలో రెవెన్యూ మంత్రిగారు, హోంమంత్రిగారు పాల్గొని ప్రసంగించియున్నారు. అందుచేత తెలంగాణ గ్రామోద్యోగుల సమస్యలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తెలిసియే యున్నవని చెప్పవచ్చును.

ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ముఖ్యమంత్రిగారు పేకమిటిచేసిన ప్రతిపాదనలను వానిపైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేసిన నిర్ణయమును ప్రకటించి యున్నారు. ఆర్థికమంత్రిగారు అధ్యక్షులుగా నుండిన యీ పేకమిటిలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రతిపక్షనాయకులుకూడ సభ్యులుగా పనిజేసియున్నారు. కావున, యీసమస్యలపైన అన్నిదృక్పథాలు సమగ్రముగా పరిశీలింపబడి యుండవచ్చునని విశ్వసించుటకు అవకాశము కలదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యీ పేకమిటివారు గావించిన నిర్ణయాలను యథా తథముగా ఆమోదించినట్లు ప్రకటితమైనది. ఇది గమనించదగిన విశేషము.

గ్రామోద్యోగులకు సంబంధించిన సమస్యలపైన ప్రతిపాదనలు కూడ యీ పేకమిటి సమర్పించిన నివేదికలో చేరి యున్నవి. పత్రికలలో ప్రకటితమైన వివరాల ప్రకారము గ్రామోద్యోగులకు, ఉపాధ్యాయులకు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు 1957 వ సంవత్సరము ఏప్రిల్ మొదటి తేదినుండి వర్తించిన సౌకర్యాలకొరకు మరొక రెండు కోట్ల యేబది లక్షల రూపాయలు వ్యయము కాగలదని తెలియుచున్నది. ఇందుకొరకు అదనపు పన్నులు విధించవలసి రాగలదని ముఖ్య మంత్రిగారు తెలియ జేసినారు. అందుచేత యీ సారి బడ్జెటులో యీ కొత్తపన్నుల స్వరూపము వెల్లడి కాగలదు. పేకమిటి యీ విషయమై కొన్ని సూచనలుగూడ చేసియున్నది.

పత్రికలలో ప్రకటిత మైన మరొక వార్త ప్రకారము తెలంగాణ గ్రామోద్యోగుల కు ప్రయాణ బత్తెములను, రోజువారీ బత్తెములను ఇచ్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించినట్లు తెలియుచున్నది. ఈ నిర్ణయము 1 వజనవరి 1959 నుండి అమలు కాగలదని తెలియుచున్నది. తెలంగాణ గ్రామోద్యోగులు చేసిన ఇతర తీర్మానాలుగూడ ఇదేవిధముగా ప్రభుత్వము పరిశీలించి, వారి సమస్యలను సత్వరముగాపరిష్కరించి, న్యాయమైన వారి కోరికలను అంగీకరించ గలదని ఆశించుచున్నాము. ప్రభుత్వపరిపాలనావ్యవస్థకు గ్రామోద్యోగులు వెన్నెముకవంటివారు. తరతరాల నుండి దేశములో శాంతిభద్రతల రక్షణకు బాధ్యత వహించి, సక్రమముగా పరిపాలనా వ్యవహారాలను నెరవేర్చుటలో వారు ముఖ్యపాత్రను నిర్వహించియున్నారు. గత కాలమున తెలంగాణలో గ్రామోద్యోగులు అనేక క్లిష్టసమస్యలను యెదుర్కొనవలసి వచ్చినది. అసంతృప్తి చెందిన గ్రామోద్యోగివలన పరిపాలనయొక్క సమర్థతకు లోపము కలుగ గలదు. కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, యీ విషయమై తగినశ్రద్ధ వహించి, తెలంగాణ గ్రామోద్యోగుల న్యాయమైన కోరికలను నెరవేర్చవలెనని కోరుచున్నాము.

.....

కరాచీలో ముగ్గురి అరెస్టు

మార్షల్‌లా అధికారులచే

కరాచీ, డిసెం 18

పాకిస్తాన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎమ్. ఎ. రంగూన్‌వాలాను మరో ఇద్దరు ప్రముఖ వ్యాపారస్తులను కరాచీ మార్షల్‌లా అధికారులు నేడు అరెస్టు చేశారు.

మిగతా ఇద్దరు కరాచీ ఛేంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి జె. ఎస్. లోబో, ప్రముఖ కరాచీ వ్యాపారస్తుడు అహ్మద్ ఎ. కరీమ్.

బ్రిటిష్ సరఫరాశాఖతో కృష్ణమీనను చర్చలు

లండన్, డిసెం 18

భారత రక్షణమంత్రి శ్రీ వి- కె- కృష్ణమీనన్ నిన్న యిక్కడ సరఫరా మంత్రిత్వశాఖతో ముచ్చటించారు. శ్రీమీనన్ ఢిల్లీకివిమానం ఎక్కేముందు నేడు మరల వారిని మధ్యాహ్నం కలువనున్నారు.

వీరి సంప్రతింపుల స్వభావంతెలియరాలేదు.

గతరాత్రి ఇండియన్ క్లబ్బులోని శ్రీ మీనన్‌ను కొందరు మిత్రులు, శ్రేయోభిలాషులు కుశలప్రశ్న చేయటానికి వచ్చారు. ఇటీవలనే న్యూయార్కులో శ్రీ మీనన్ కారు ప్రమాదంలో చిక్కుకొనియుండిరి.

అమెరికన్ సీ గోల్ గా యకుడు పాల్, అతనిసతీమణి శ్రీ మీనన్‌ను కలసికొన్న వారిలో ఉన్నారు వీరు 1959 జనవరి 10 ప్రాంతమున న్యూఢిల్లీకి ఇండియా పర్యటన కొరకయి రానున్నారు. అచిరకాలంలోనే ఈ దంపతులు నూతనసంవత్సరాది పండుగను గడుపుటకు మాస్కోవెళ్ళగలరు.

ఆంగ్ల భాషా దాస్యంవల్ల అబ్బిన స్వభాషా విస్మృతి

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ నిరసన: నవమ ఆంధ్రాభ్యుదయోత్సవాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

(మా—వి)

హైద్రాబాదు, డిసెం 19

తెలుగుభాష నుడికారాన్ని, తెలుగు సౌందర్యాన్ని మర్చిపోయేట్లుచేసి- తెలుగు కవులను తెలుగు కవిత్వాన్ని అభిమానించడానికి పూనుకోజాలనంత స్వభాషా విస్మృతిని మనకు ఇంగ్లీషు భాషా దాస్యం తెచ్చిపెట్టిందని నిన్న నిజాం కళాశాలావరణలో నవమాంధ్రాభ్యుదయోత్సవాల ప్రారంభ దిన సభలో కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ పేర్కొనారు. తెలుగు భాషలోఉన్న మాధుర్యం వాక్యనిర్మాణ విన్యాస సౌందర్యం, నుడికారపు సొబగు మరే భాషలోనులేదని ప్రతిపాదిస్తూ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారిలోని భావాలను మూటకట్టి చూపడమే ఇంగ్లీషుభాష విశేషమని తన తాత్పర్యాన్ని వెల్లడించారు.

నవ మాంధ్రాభ్యుదయోత్సవాలు నిన్న అఖిల కళాశాలాంధ్ర విద్యార్థి సంఘ సంయుక్తాధ్వర్యాన ప్రారంభమయ్యాయి. శ్రీ జెనర్జీ ప్రార్థన జరిపారు.

నిన్నటి సభకు శ్రీ ఎం. ఆర్. అప్పారావు (ఎం-ఎల్-ఏ) అధ్యక్షత వహించారు. ఆయన తెలుగు వారి సాంస్కృతిక ప్రగతికృషిని వివరిస్తూ సాంస్కృతిక రంగంద్వారా సమైక్యతా సాధనను అర్థ్రహృదయ కల్పనను పేర్కొన్నారు.

ఈ యేడు ఆంధ్రాభ్యుదయోత్సవాల్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభించారు. శంకర్స్ వీక్లీ ఆధ్వర్యాన ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో తానప్పుడే జరిపి వచ్చిన బాలల చిత్రకళా ప్రదర్శన ప్రారంభోత్సవాన్ని పేర్కొని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సహజంగా ఉద్బుద్ధమౌతూ ప్రత్యేక మార్గదర్శకత్వాలూ శిక్షణలూ లేకుండానే రాణిస్తుండే కళాశక్తిలోని బలాన్ని వైశిష్ట్యాన్ని వర్ణించారు విద్యార్థులిక్కడ వినోదార్థమే కూడిన మాటనిజమే. ఆయినా యీ ఉత్సవాల్లో ప్రతి కార్యక్రమం పట్ల అనుక్షణమూ వెక్కిరింపులూ వేళాకోళాలు ప్రదర్శించకుండాసహజ కళా పాటవాన్ని ప్రదర్శిస్తున్న తోటి విద్యార్థినీ విద్యార్థుల్లోగల శక్తి సామర్థ్యాలను అభినందించ గలగడంకూడా నేర్వాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇక్కడ వినోద కార్యక్రమాలనుక్రమశిక్షణతో గ్రహించి ఆనందించవలసిందిగా ఆయన కోరారు. పార్టీ మీటింగ్ కొందరలో ఉన్నందున మీ మధ్యనే ఉండి మీతోపాటు వేళాకోళాలాడుతూ కార్యక్రమాల్లో పాల్గొలేక పోతున్నందుకు విచారిస్తున్నానని ముఖ్యమంత్రి పేర్కొని తన ప్రారంభోపన్యాసం అనంతరం వెళ్ళిపోయారు.

అఖిల కళాశాలాంధ్ర విద్యార్థి సంఘ అధ్యక్షుడు డా॥ వి. మధుసూదనరెడ్డి ఇంగ్లీషులో స్వాగతోపన్యాసమిచ్చారు. తనకు తెలుగుభాషరానందుకు సిగ్గిల్లుతున్నాననీ వచ్చేయేడాదికి తెలుగులో మాట్లాడేట్లు తయారవుతాననీ ఆయన అన్నారు. స్థానిక కార్యదర్శి శ్రీ రాజేందర్ ప్రసాద్ పరిచయ వాక్యాలు పలికారు. గత సంవత్సర నివేదికను శ్రీ వి. భాస్కరరావు సమర్పించారు.

కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రసంగిస్తూ ఒక నాడు యావద్భారతంలో తెలుగులో కవిత్వం వ్రాసి రాజమాన్యత పొందాలన్న తహ తహ ఉండేదన్న విషయం ప్రస్తావించారు. అది కృష్ణరాయల యుగమనీ రాయలు తెలుగును అభిమానించినప్పుడు ఏభాషవారైనా రాజాభిమానానికై తెలుగు కోసం పర్యాత్తి ఉండడం అసహజంకాదనీ అంటూ ఆయన ఉదాహరణకు తెనాలి రామకృష్ణయ్యను గురించి కృతిభర్త నంద్యాల కృష్ణయ్య అన్నటువంటి "ఉదయం బస్తనగంబు సేతువు హిమవ్యూహంబు నున్ జుట్టిరావిదితంబైన మహిన్ మహాంధ్ర కవితా విద్యాలల ప్రాణిని కెదురేరీ" పద్యాన్ని పేర్కొన్నారు. ఇంగ్లీషులో ఇదమిత్థమైన అర్థంఉన్న పదాలే ఉండవనీ ఏవోమాటలు మూటలుకట్టి చెప్పడమేతప్ప నుడికారపు భావగాంభీర్యమేలేదనీ ఆయన అన్నారు. ఇంగ్లీషుభాషలో సమాసాలంటే ఏమిటో లేనేలేవు. హిందీలో సమాసాలు చేయాలంటే 'కే'లుకలుపుకుంటూ కూర్చోవాలి. మన భాష వాక్యవిన్యాస సౌందర్యం మరే భాషకూలేదు. నన్నయ్యవంటివ్యక్తి స్వస్థాన వేషభాషాభిమతాస్పంతో రసప్రబుద్ధియఃఅన్నాడు. మాతృభాష గొప్పదనాన్ని గ్రహించినవారే సహృదయులు అని శ్రీ సత్యనారాయణ అన్నారు.

తర్వాత శ్రీ ఎం. మంగపతిరావు, కుమారి సరోజిని గీతావళి పాడారు' శ్రీ యస్—ఆర్ గోపాలరావు నృత్య ప్రదర్శన జరిగింది ఉస్మానియా మెడికల్ కళాశాలవారు 'ఉల్లాసీధా', లా సాయం కళాశాలవారు 'మాయ నొప్పులు', వి. వి సాయం కళాశాలవారు 'వెంకన్నకాపురం' ప్రదర్శించారు.

మూడోనాటి కార్యక్రమం

రేపు శనివారం సభకు శ్రీ. జి-సి-వి- సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి (ఆలిండియా రేడియో, విజయవాడ) శ్రీ జువ్వాడి గౌతమరావు (జయంతి పత్రిక) ప్రసంగిస్తారు.

అహల్య, సౌభాగ్యవల్లి, అశోక్, భట్టరాచారిగార్ల గీతావళి, కుమారి సుబ్బలక్ష్మి నృత్యం, కుమారి పద్మ వీణా వాద్యం, విఠల్ లయవిన్యాసం, పూర్ణచంద్రరావు హరికథ, నాల్గుకళాశాలవారి నాటికా ప్రదర్శనలు మున్నగునవి ఉన్నాయి.

.....

నెల్లూరుకు పాల సప్లయి పథకం

నెల్లూరు, డిసెం 19

స్థానిక సహకార పాల సప్లయి యూనియన్ ద్వారానెల్లూరుకు పాలు సప్లయి చేయటానికి ఒక సమగ్ర పథకం తయారు చేయబడింది. రోజుకు 22840 పౌనులవరకు యూనియన్ చేత పాలు సప్లయి చేయించాలని సంకల్పము- కేంద్ర ప్రభుత్వమును ఆర్థిక సహాయం కోరగా పాల యంత్రాలు వగైరా అందుబాటులో లేవనీ, మామూలు యంత్ర సామగ్రిని వాడుకోవలసిందనీ సలహా యిచ్చారు- స్థల సేకరణ, భవనాల ప్లానులు వగైరా మొదటి సంవత్సరంలో ఖర్చు చేసుకోవచ్చునని వారు సూచించారు- ఈ పథకానికి రు- 60000 సబ్సిడీ, రూ- 40,000 ఋణంగా ప్రభుత్వం మంజూరుచేసింది. స్థల సేకరణకుగాను యూనియన్‌కు 15 వేలు సబ్సిడీ, 15 వేల ఋణం కూడా మంజూరు చేయబడింది.

ఆంధ్రుల "ఆవకాయ" ఎగుమతి:

హైద్రాబాదు, డిసెం 18

ఆంధ్రలో ప్రఖ్యాతమైన 'ఆవకాయ'ను విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా విదేశీ నాణెమును సంపాదించ వచ్చునని నేడు రాష్ట్ర శాసన మండలిలో శ్రీ రామమూర్తి [స్వ] ఒకసూచనచేశారు.

ఖాదీగ్రామ పరిశ్రమల బోర్డు బిల్లుపై చర్చసందర్భంగా ఈ సూచనచేస్తూ ఆవకాయను సరిగా తయారుచేసిఎగుమతిచేసిన తప్పక విదేశీనాణెమును ఆర్జించవచ్చునని వీరన్నారు.

.....

నిజాంచక్కెర ఫ్యాక్టరీ

హైద్రాబాదు, డిసెం 18

సమీపభవిష్యత్తులో నిజాం సుగర్ ఫ్యాక్టరీ యొక్క చెరకురసము పిండు శక్తి రోజుకు 8250 టన్నుల నుండి 45 వందలటన్నులకు హెచ్చింపబడగలదని నేడు రాష్ట్రశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలోముఖ్యమంత్రిశ్రీసంజీవరెడ్డి ప్రకటించారు. ఇందుకు అవసరమైన మిషనరీ తెప్పించబడుచున్నదనీ దీనికై దిగుమతి లైసెన్సు గూడా లభించినదని వీరుతెలిపారు.

గతసంవత్సరం ఈ ఫ్యాక్టరీ రు. 91 లక్షలలాభాన్ని గడించినది. 1953—54 సంవత్సరంలో ఇది గడించిన లాభం రు-45లక్షలు మాత్రమే ఉండెను.

లోకసభ నుండి ప్రతిపక్షాల వాకౌట్

ప్రదర్శనలు - వాయిదాతీర్మానాలు సభ నిర్ణయాల మార్చలేవని స్పీకర్ ప్రకటన

కొత్త ఢిల్లీ, డిసెం 18

ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని రెండు రాష్ట్రాలుగా విభజనను బొంబాయి మైసూర్ రాష్ట్రాల సరిహద్దు వివాదాల చర్చనుకోరే పెక్కు వాయిదా తీర్మానాల స్పీకర్ నిరాకరించుటవల్ల నేడులోకసభనుండి పూర్తి ప్రతిపక్షాల సభ్యులు ఒక్క మహ్మద్ ఇమామ్ (పి.ఎస్ పి. మైసూర్) మినహా వాకౌట్ చేశారు.

ఈ వాకౌట్‌లో స్వతంత్ర సభ్యులు గూడా కలిశారు. వీరంతా పార్లమెంటు మెయిన్ గేటు వద్ద ప్రదర్శనల జరుపుచున్న సంయుక్త మహారాష్ట్రసమితి వాలంటీర్ల కలియుటకు వెళ్ళారు. ఈ తీర్మానాల చర్చకు పెట్టి నిరాకరించుటకు ముందు స్పీకర్ మరియు కేంద్ర హోం మంత్రి పండిత్ గోవిందవల్లభ పంత్ పార్లమెంటు శాసనాల తల్లక్రిందులు చేయుటకు ప్రదర్శనలు సమాత్రం ఉపకరించజాలవని ప్రకటించారు. రాష్ట్రాల పునర్నిర్మాణ సిఫారసుల ఫలితంగా దేశములోని వివిధ రాష్ట్రాల సరిహద్దులు మార్చబడమైనదని తిరిగి పార్లమెంటు నిర్ణయాన్ని అనుసరించే వీనిని మార్చవీలవుతుందని స్పష్టీకరించారు.

.....

అహ్మదాబాదు కార్పొరేషను ఉపఎన్నికలు

13 స్థానాలలో 12 ప్రతిపక్షం వశం

అహ్మదాబాద్ డిసెం 19

అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని 13 స్థానాలకు జరిగిన ఉపఎన్నికలలో 12 స్థానాలను మహాగుజరాత్ జనపరిషత్ నెలకొల్పిన జనతా పక్షం గెలుచుకొన్నది. మిగిలిన స్థానం పాలకపార్టీ నాగరిక పక్షానికి లభించినది. దానితో నాగరిక పక్షబలం 52కు పెరిగింది.

అమెరికాచే 9 వేల పౌండ్ల రాకెట్ ప్రయోగం

ప్రయోగించిన రెండుగంటలలో అది అనుకున్న దూరానికి వెళ్ళిందట

వాషింగ్‌టన్, డిసెం 19

ఫ్లారిడాలోని కేప్ కానవెరాల్ స్థావరం నుండి 8:00 పౌండ్ల బరువుగల పెద్ద అట్లాస్ అంతర-దేశీయమిసిల్ ఒకటి ఆకాశంలోనికి పంపించబడిందని ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ గతరాత్రి ప్రకటించారు.

ప్రయోగించిన రెండుగంటల్లో అది అనుకున్న దూరానికి వెళ్ళింది.

భారత కాలమానం ప్రకారం నేటి తెల్లవారు జామున 4—32 గంటలకు ప్రయోగించబడిన ఈఅట్లాస్‌ను గురించి రహస్యంగా ఉంచబడింది. అట్లాస్ ఆయుధాలలో ఇది అధునాతనమైన ప్రయోగం అని మాత్రమే వైమానిక దళం ప్రకటించింది.

ఒకభాగం గాక మొత్తం మిసిల్ అంతా ఆకాశంలోనికి వెళ్ళిందని ప్రెసిడెంటు ప్రకటించారు.

1957 డిసెంబర్ 17 న ఈప్రయోగాలు ప్రారంభించబడిన తరువాత విడువబడిన వాటిలో యిది 16 వది.

ఈ రాకెటుకు మూడు ఇంజన్‌లు ఉన్నవి. గంటకు 216,000 మైళ్ళ వేగముతో అది వెళ్ళింది.

శాసనమండలిలో 2 వాయిదా తీర్మానాలు

అధ్యక్షునిచే అనుమతి నిరాకరణ

హైద్రాబాద్, డిసెం 19

నేడు రాష్ట్ర శాసనమండలిలో అధ్యక్షుడు పద్మభూషణ మాడపాటి హనుమంతరావుగారు శ్రీ ఎ. గుర్యారెడ్డి (కమ్యూ) ఒక వ్యక్తి మరణంపై తెచ్చిన వాయిదా తీర్మానాన్ని నిరాకరించారు. నిజామాబాద్ బీడీ కార్మికుల సమ్మెపై శ్రీ గుట్టారాజారావు. శ్రీ వై-ఎస్ రావు (సో) నోటీసు యిచ్చిన మరో తీర్మానానికి కూడ అనుమతి నిరాకరించారు.

మొదటితీర్మానం విషయమై ఆఅంశం యింకా కోర్టులో ఉన్నదనిముఖ్యమంత్రి అన్నారు. రెండో తీర్మానం విషయమై పనిలోనికి వెళ్ళేవారిని అటకాయించే కార్మికులపై పోలీసులు కేసులు పెట్టారనీ, యింకా విచారణలో ఉన్నవనీ ముఖ్యమంత్రి అన్నారు.

బొంబాయి ఆంధ్రుల 'విద్యాభవన' నిర్మాణోద్యమం

సోదరాంధ్రుల ఆదర సహాయాలకై అక్కడి ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుని విజ్ఞప్తి

[మా-వి]

హైద్రాబాద్, డిసెం 19

బొంబాయిలో నివసిస్తున్న దాదాపు లక్షమంది ఆంధ్రులు వారి పిల్లలు తమ మాతృభాషను మరవకుండా మున్ముందు వారికి భాషా విస్మృతివల్ల ఏర్పడే సాంఘిక సౌభ్రాత్ర సమస్యలు ఎదురుకాకుండా జాగ్రత్తపడుతూ సోదరాంధ్రుల ప్రగతి కృషిని గమనిస్తూ బొంబాయి ఆంధ్రమహాసభ, ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీలు (1943) సాగిస్తున్న ఉద్యమాన్ని నిన్న విలేఖరుల గోష్ఠిలో బొంబాయి ఆంధ్రమహాసభ ప్రముఖ కార్యకర్త ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడూనైన శ్రీ వి. ఆర్. స్వామి తెలియజేశారు.

ప్రస్తుతం బొంబాయిలో ఉన్న దాదాపు 15వేలమంది తెలుగు బాలల కోసం 9 తెలుగు పాఠశాలలున్నాయనీ, తమ సంస్థ తరపున ఒక హైస్కూలు నడుస్తున్నదనీ, 1940 లోనే బోధనా భాషగా బొంబాయి విశ్వవిద్యాలయం తెలుగును గుర్తించినా ఆ సౌకర్యాన్ని వినియోగించుకోడానికి తగిన స్తోమతను అక్కడి ఆంధ్రులు ఇంకా సంతరించలేదనీ దీనికి కారణం బొంబాయి ఆంధ్రులు చాల మంది-90 శాతం-కార్మిక వర్గాలుగా నిరక్షరాస్యులుగా ఉండడమేననీ శ్రీ వి.ఆర్. స్వామి వివరించారు.

బొంబాయి ఆంధ్రమహాసభవారు, ఒక ఓపెన్ ఏర్ థియేటర్‌ను నిర్మించారనీ, నవీన తెలుగు పత్రికా రచనకు నాంది అయిన బొంబాయిలో కాశీనాథుని నాగేశ్వరరావుగారిపేరిట ఒక తెలుగు గ్రంథాలయాన్ని సంక్రాంతినాడు స్థాపించబోతున్నామనీ శ్రీ స్వామి ప్రాస్తావికంగా వెల్లడించారు. ఈ గ్రంథాలయానికై "అమృతాంజన్" సంస్థనుండి భూరివిరాళం లభించింది.

ఇప్పుడు బొంబాయిలోని ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ తరపున ఒక పాఠశాల [విద్యాభవనం] భవనం నిర్మాణానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. కార్పొరేషన్‌వారు వడాలి ప్రాంతంలో 3900 చ॥గ॥ స్థలాన్ని మంజూరు చేశారు ఇప్పటికి 80 వేలు వసూయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5 వేలు విరాళ మిచ్చింది 1959 జూన్‌లో యీ భవనానికి శంకుస్థాపన తలపెట్టబడింది ఆనాటికి కనీసం లక్షరూపాయలైనా చేకూర్చాలని కృషి జరుగుతున్నదని ఇందుకు యావదాంధ్రులూ యథాశక్తి తోడ్పడాలనీ శ్రీ వి.ఆర్. స్వామి విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణానికి మొత్తం 2 లక్షలు అంచనా వేయబడింది.

బొంబాయి ఆంధ్రుల్లోని చైతన్యం విద్యాసౌకర్యం ద్వారానేవిస్తృతమైందనిపేర్కొంటూ శ్రీవి.ఆర్. స్వామి 1958—59 లో తాము నిర్వహిస్తున్న పాఠశాలలో 511 మంది విద్యార్థులున్నారనీ 1958లో ఎస్.ఎస్.ఎల్.సికి 11మంది విద్యార్థులు హాజరై 10మంది ఉత్తీర్ణులు కావడమేకాక అందులో ముగ్గురికి ఫస్టు క్లాస్ కూడా లభించిందనీ తెలియజేశారు.

బొంబాయి ఆంధ్రుల ప్రయోజనానికై తలపెట్టబడిన యీ విద్యా ఉద్యమం విజయవంతం కావడానికి తాము బొంబాయి ప్రభుత్వ సహాయాన్ని కూడా అర్థిస్తున్నామనీ సోదరాంధ్రుల ఆదరాభిమానాలు గూడా ముఖ్యమనీ విజ్ఞప్తిచేస్తూ శ్రీ స్వామి త్వరలో యీ భవన నిర్మాణ నిధికై మద్రాసులోను, హైద్రాబాదులోను కొన్ని ప్రదర్శనలేర్పాటు చేయదలుస్తున్నామనీ ఇందుకు ఉదారులంతా తోడ్పాటు కావించాలనీ కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ఇతోధిక సహాయ సేకరణను ఆశిస్తూ శ్రీ వి-ఆర్-స్వామి రేపు విద్యామంత్రి శ్రీ ఎస్- బి- పి- పట్టాభిరామారావును కూడా కలుస్తున్నారు.

స్థానికంగాజరుగుతున్న సాంస్కృతికోత్సవాల్ని ప్రస్తావించి శ్రీ స్వామి బొంబాయి ఆంధ్రులుకూడా సాంస్కృతికోత్సవాలు ప్రతి యేటా శ్రీరామ నవమినుండి వారందినాల పాటు నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

విశ్వవిద్యాలయాల బోధనా భాష

తెలుగును ప్రవేశపెట్టాలనే ప్రతిపాదన లేదని విద్యా మంత్రి వివరణ

హైద్రాబాదు, డిసెం 19

ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీమతి టి- లక్ష్మీకాంతమ్మ (కాం) అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ 21-3-1956 వరకూ కేంద్రంనుండి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న ఋణాలకు వడ్డీ రేటును తగ్గిస్తూ భారత ప్రభుత్వం గైకొన్న నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలపబడిందన్నారు- ఈ నిర్ణయంవలన రాష్ట్ర ప్రభుత్వానికి ఏటారు, 80 లక్షల వడ్డీమిగులుతుందన్నారు.

బోధనా భాష

సాంకేతిక అంశాలు మినహా అన్ని సబ్జెక్టులకూ తెలుగునే బోధనా భాషగా వినియోగించాలని రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను కోరే ప్రతిపాదన లేదని

ప్రయివేటు కంపెనీలలో రిటైరైన ప్రభుత్వోద్యోగులు

లోకసభలో సభ్యుల తీవ్రవిమర్శ: హారినిజాయితీని శంకించరాదని హోంమంత్రి సమర్థన

కొత్తఢిల్లీ, డిసెం 18

ఉన్నత ప్రభుత్వాధికారులు రిటైర్ అయిన తరువాత ప్రభుత్వంతో ఎక్కువ సంబంధాలు, కంట్రాక్టులున్న ప్రయివేటు సంస్థలలో చేరడం ఉచితమా? అనేఅంశంపై నేడు లోకసభలో వివిధ పార్టీలకు చెందిన అనేకమంది సభ్యులు లేవదీసిన రెండున్నర గంటల చర్చలో జోక్యం కలిగించుకొంటూ ప్రభుత్వ పెన్షన్ లేని ఉద్యోగులు రిటైరయిన రెండేళ్ళలోగా ప్రభుత్వ అనుమతిలేనిదే ప్రయివేటు సంస్థలలో ఉద్యోగాన్ని ఆశించరాదని యిటీవల ప్రభుత్వం నిర్ణయించినట్లు హోంమంత్రి శ్రీగోవిందవల్లభ్ పంత్ అన్నారు.

విశ్వాసంతో చాలాకాలం ప్రభుత్వోద్యోగంచేసిన అధికారులపట్లవిశ్వాసం ఉంచాలని ఆయన సభ్యుల్ని కోరారు.

రైల్వే బోర్డు పూర్వ అధ్యక్షుడు శ్రీ ఎఫ్.సి. బాఛ్వార్ మెసర్స్‌లార్డ్ అండ్ కంపెనీలోనూ, రైల్వేబోర్డు యితర సభ్యులు కొందరు కొన్ని యితర సంస్థలలోనూ చేరడాన్ని సభ్యులు ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈచర్చజరిగేసమయంలో శ్రీబాఛ్వార్ ప్రముఖ పౌరులస్థానంలోఉన్నారు

చర్చ సందర్భంలో కాంగ్రెస్, సోషలిస్టు, కమ్యూనిస్టు సభ్యులు మాట్లాడుతూ మాజీ అధ్యక్షుడు,కొందరు రైల్వేబోర్డు సభ్యులు రైల్వే శాఖతో ఎక్కువ సంబంధాలున్న సంస్థలలో చేరడంవలన యీ ఉద్యోగులు ఉద్యోగంలో ఉండగానే రిటైరయిన తరువాత చేరడానికి ఆయా కంపెనీలతో రాయబారాలు జరిపి ఉంటారనే అనుమానం కలుగుతున్నదన్నారు.

ఒక్కశ్రీ జైపాల్‌సింగ్ (జార్ఖండ్) ప్రభుత్వోద్యోగాలనుండి రిటైరయిన తర్వాత ప్రయివేటు సంస్థలలో చేరడంలో తప్పులేదన్నారు.

పంత్ యిలాఅన్నారు. "మన ప్రజలపై మనకు ఎక్కువ విశ్వాసముండాలి. ఒకవ్యక్తి 30 సంవత్సరాల పాటు విశ్వాసంతో పనిచేసిన తరువాత ఆ తరువాత సరిగా పనిచేయడనుకోవడం పొరబాటు. ఆ తరువాత ప్రభుత్వం అనుమతిపై ప్రయివేటు సంస్థలో చేరిన ఉద్యోగిని శంకించడం మంచిది కాదు".

శ్రీ పంత్ మరియు రైల్వే మంత్రి శ్రీ జగజ్జీవనరాం తమ ప్రసంగాలలో శ్రీ బాఛ్వార్ సేవల్ని ప్రశంసించారు-



ప్రస్తుత పురిపైల్ ధరలు

2 బొన్నులు పాప్యులర్	స్పెషల్	2½ బొన్ను డిలక్స్-
0-9-0	0-11-0	0-14-0

రెండు బిల్లులకు రాష్ట్ర శాసనసభ ఆమోదం

హైదరాబాద్, డిసెం 18

రాష్ట్రశాసనసభ నేడు రాష్ట్ర లెజిస్లేచర్ (రెండు సభలలో సభ్యత్వంపై ఒక సీటు ఖాళీ) బిల్లును హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (సవరణ) బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించినది.

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు మొదటి బిల్లును ప్రతిపాదిస్తూ రాష్ట్రంలో రెండు సభలకూ ఎన్నికైన సభ్యుడు ఏదో ఒక సభలో సభ్యత్వాన్ని నిలుపుకొని రెండో సభలోని సభ్యత్వాన్ని వదులుకోవలసి ఉన్నదన్నారు. శాసనమండలి ఏర్పాటుతో యీ బిల్లు అవసరమైనది.

స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య రెండో బిల్లును ప్రతిపాదిస్తూ రద్దయిన సికింద్రాబాదు జిల్లా కోర్టుస్థానే హైదరాబాదు స్మాల్ కాజీస్ కోర్టు ఏర్పాటుకు యీ బిల్లు అవకాశమిస్తున్నదన్నారు.

సికింద్రాబాదు జిల్లాకోర్టు రద్దయిప్పటినుండీ దానిస్థానే ఏర్పాటయిన చీఫ్ జడ్జి కోర్టు తనకు జూరిస్‌డిక్షన్ లేదని చెబుతూ క్రింది కోర్టు నిర్ణయాలపై వచ్చిన అపీల్స్‌ను తోసివేస్తున్నది.

అందువలన యిప్పుడు ప్రభుత్వం యీ శాసనంద్వారా అపెలేట్ కోర్టు ద్వారా హైద్రాబాదు స్మాల్ కాజీస్ కోర్టును నియమించ ఉద్దేశిస్తున్నది.

రెండు బిల్లులను సభ ఏకగ్రీవంగా ఆమోదించి హాడిజ్య పంటల ఎసెస్‌మెంట్ నియమాలు, భూమిరెవిన్యూ సర్‌ఛార్జినియమాలు, భూమిరెవిన్యూ అదనపు మాగాణి ఎసెస్‌మెంటు నియమాలు, సాధారణ అమ్మకం పన్ను నియమాలను ఆమోదించినది. శ్రీ మందపాటి నాగిరెడ్డి (కమ్యూ), శ్రీబి.వి. శివయ్య (కాం) చర్చలో పాల్గొంటూ వాడిజ్యపంటలకు ఇప్పుడు వసూలు చేస్తున్న వాటికంటె ఇతర పన్నుల్ని మినహాయించాలన్నారు. ఈ నియమాలను ప్రతిపాదించిన రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు ఆ సూచనను అంగీకరించకపోవడంతో ప్రతిపక్ష సభ్యులు ఓటింగ్‌ను కోరారు. 28-66 ఓట్లతో వీగిపోయింది. దానితో ఆ నియమం ఆమోదించబడిందని స్పీకర్ శ్రీశాస్త్రేశ్వరరావు ప్రకటించారు

పత్రికా రచయితకు భూరి సన్మానం

తెనాలిలో శ్రీ వెంకటప్పయ్య శాస్త్రి షష్టిపూర్త్యుత్సవం

తెనాలి, డిసెం 18

పత్రికా రచనలో పాతిక సంవత్సరాలపాటు నిమగ్నులై జీవితాన్ని గడిపి అందరికీ తలలో నాలుకగా మెలగుతూ అందరిచే మన్నన గాంచుతున్న శ్రీ వెంకటప్పయ్యశాస్త్రి రజతోత్సవాన్ని స్థానిక ప్రెస్‌క్లబ్ వారు యీ నెల 15వ తేదీన జరిపారు- అతిథియన షష్టిపూర్తికి కలనివచ్చింది. పాతకారు సాంఘిక సంస్కర్త, కాకలుతీరిన దేశభక్తుడు, అన్నిటికన్నా సరసుడూ అయిన శ్రీ శాస్త్రి షష్టిపూర్తి సన్మానము పౌరసన్మానం లాంటిదని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి మునిసిపల్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన సన్మాన సభలో అన్నారు. సభకు డా. టి-వి-యస్-చలపతిరావు అధ్యక్షత వహించారు ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ దామెర్ల సుబ్బారావు (మాజీ మునిసిపల్ వైస్ చైర్‌మన్) తమ నివేదికలో సన్మానసంఘం రూ. 1859 లు వసూలు చేయగలిగినదని ప్రకటించారు.

డా॥ చలపతిరావు మాట్లాడుతూ తెనాలిలోని సంస్కృతిప్రభావం ఉదాత్తత యిటువంటిదనీ వెంకటప్పయ్య శాస్త్రివంటి సాదామనిషికి ఇంతఉద్వేగంతో సన్మానంచేయడం ముదావహమే కాక దేశానికి మార్గదర్శకమనీ అన్నారు. పత్రికా రచనలో మంచికి యింకా చోటువుండడం భవిష్యత్తుకి శుభసూచకమంటూ ఆయనఅభినందనలందజేశారు.

తరువాత అధ్యక్షులు సన్మానసంఘ నిధినీ నూతనవస్త్రములనూ లెడర్ సంచినీ బహూకరించారు.

ఆంధ్రపత్రికవారు ప్రత్యేకముగారు. 116 లు సన్మానం రోజుకు చెక్కుద్వారా పంపారు. తెనాలి ప్రసాద్ పెన్ వర్క్స్ వారు ఒక కలాన్నీ, కొల్లా కాశీవిశ్వనాథం దంపతులు వెండి పళ్ళెమునుబహూకరించారు. శ్రీ ముదిగొండ సుబ్రహ్మణ్యకవి, శ్రీ రాచకుళ్ళ చెంచయ్య పద్యాలు చదివారు శ్రీ తుర్లపాటి కుటుంబరావు, మునిసిపల్ స్పెషలాఫీసర్ శ్రీ పి- నాగభూషణం నాయుడు మాధవపెద్ది లక్ష్మీనర్సయ్య రెడ్డిబత్తుల రామిరెడ్డి గోలి శేషయ్య కాకుమాను శారానాథ్ అల్లచలమయ్య మిక్కిలినేని భగవంతరావు కొమ్మూరు కాశీ విశ్వనాథం వేమవరపు వెంకటేశ్వర్లు ప్రసంగించారు- స్థానిక శాసనసభ్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య రు. 116 లు యిచ్చారు. జిల్లాకాంగ్రెసువారు 116 రూ లు వాగ్దానంచేశారు. మునిసిపల్ కమీషనర్ స్పెషలాఫీసర్ పి- నాగభూషణం నాయుడుగారు రు. 50 లు విరాళంగా యిచ్చారు.

శ్రీ గుడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రి సమాధానం చెబుతూ తాము ఆంధ్రపత్రికలో నెలకు 10 రూపాయలజీతం మీద 25 ఏళ్ళనాడు కాశీనాథునినాగేశ్వర్ రావుగారి చలవ వలన చేరి రచనను దేశభక్తిని కలుపుకొని ఇన్నాళ్లు సంతోషంగా కాలం గడిపామన్నారు. ఆనాటి దేశభక్తి ఉద్యమం వెల్లువగా చేరిన తీరు చెప్పారు. పాటలుపాడివినిపించారు. సంఘసంస్కర్తగా జరిపిన వివాహాలను గూర్చి చెప్పారు. తాను నిష్పాక్షికంగా వార్తల్ని పంపటమే గీటురాయిగా పెట్టుకున్నామన్నారు. తమకు జరిగిన సన్మానం పత్రికారచన పట్ల పౌరుల ఆదరాన్ని చూపుతుందన్నారు. ప్రత్యేకంగా శ్రీ సూర్యదేవర లక్ష్మీనారాయణ (పంచాయతీ కోర్టు ప్రెసిడెంటు) దామర్ల సుబ్బారావు [మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్] కంచర్ల మంగపతిరావుగారలకు కృతజ్ఞత చెప్పారు. శ్రీ శాకమూరి మాధవరావు[ప్రెస్‌క్లబ్ కార్యదర్శి] ఆచార్యరంగా, కొత్త రఘురామయ్య, విద్యామంత్రి పట్టాభి రామారావు, కల్లూరి చంద్రమౌళి, అయ్యదేవర కాళేశ్వరరావు, స్వామి సీతారాం, శివలెంక శంభుప్రసాద్, పండితారాధ్యులనాగేశ్వరరావు, పి. శ్రీరాములు మున్నగువారి సందేశాల్ని చదివివినిపించి ప్రెస్‌క్లబ్ తరఫున ఖద్దరు వస్త్రములనుకట్టబెట్టారు. శ్రీ సూర్యదేవర లక్ష్మీనారాయణ వందనసమర్పణం చేశారు. అనంతరం విందు భోజనం జరిగింది.

.....

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజిలో డా॥ బూర్గుల ఉపన్యాసం

హైదరాబాద్, డిసెం 18

భారత అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల అధ్యాపకులు-విద్యార్థి సభ్యుల సమావేశంలో మొన్న కేరళ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణరావు ప్రసంగించారు. ప్రయివేటు పరిశ్రమలు, ప్రభుత్వ పరిశ్రమలు, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఉన్నత కార్య నిర్వహణకు సమర్థులైన వారిని తయారుచేసే ఇటువంటి శాఖాలప్రాధాన్యాన్ని ఆయన పేర్కొన్నారు

అభయంకర్ నగర్ నిర్మాణప్రగతి

కాంగ్రెసు 64వమహాసభల ఏర్పాట్ల వివరాలు

నాగపూరు, డిసెం 18

జనవరి 6 నుండి 11వ తేదీ వరకు కాంగ్రెసు 64వ మహాసభలు జరిగే స్థలానికి "అభయంకరనగర్" అని పేరు పెట్టారు ఇక్కడ నిర్మాణాలన్నీ చాలా చురుకు సాగిపోతున్నాయి.

జనవరి 1 నాటికి అభయంకరనగర్ పూర్తిస్వరూపం దాలుస్తుంది. ఆనాడే ఖద్దరు గ్రామ పరిశ్రమల ప్రదర్శనం ప్రారంభింప బడుతుంది.

ప్రతినిధుల శిబిరాలు, కుటుంబ శిబిరాలు, ప్రముఖ నాయకుల బసలు దాదాపు 20వరకు, రెండుప్రధాన పందిళ్ళు, ఆరు బ్రహ్మాండమైన ద్వారాలు, రోడ్లు, చెలికమ్యూనికేషన్‌ల ఏర్పాట్లనిర్మిస్తూ రోజూ వెయ్యిమంది కార్మికులు కళాకారులు పనిచేస్తున్నారు- అభయంకర్‌నగర్ నాగపూరుకు ఐదుమైళ్ళ దూరంలోఉంది.

'నరకేసరి' అను పేరు కాంచిన స్వర్గీయ ఎం.వి. అభయంకర్ పేరుతో యీ కాంగ్రెసు మహాసభస్థలి 450 ఎకరాల వైశాల్యంలో ఏర్పాటవుతున్నది. ప్రధాన ద్వారం స్వర్గీయ జమ్నాలాల్ బజాజ్‌పేరిట నిర్మిస్తారు. అభయంకర్, బజాజ్‌ల ఇరువురూ విదర్భకుచెందిన కాంగ్రెసునాయకులే.

ఖద్దరు గ్రామ పరిశ్రమల ప్రదర్శనకయి 525 స్టాల్స్, కేంద్రప్రజారుస్తే 450 స్టాల్సు నిర్మించడం పూర్తయింది.

జెలిగేట్లకోసం నిర్మించిన 20 శిబిరాల్లో 7 వేలమందికి బస ఏర్పాటవుతుంది బహిరంగసభజరిగే పెండాల్‌లో మూడులక్షలమంది కూర్చొనవచ్చునట- విషయనిర్ణయసభజరిగే పందిట్లో 20వేల మంది ప్రేక్షకులకు అవకాశం ఉంటుంది-

అభయంకర్‌నగర్‌లోనిర్మించబడుతున్న భోజనశాలలో ఒకేసారి 2 వేలమంది భోజనాలు చేయవచ్చు. జెలిగేట్లశిబిరాలకు సమీపంలో 800 మంది పత్రికాప్రతినిధులకు బసలు ఏర్పాటవుతున్నాయి-ప్రతిశిబిరానికీ వేర్వేరుగా అన్నిసదుపాయాలూ ఉంటాయి.

వందపడకలతో ఆసుపత్రి, నాలుగు చికిత్సాశాలలు కూడా నిర్మింపబడుతున్నాయి- డిసెంబరు 25నుండి శ్వేత సుధార్ సంఘం వారు 1200 పడకలు గల శ్వేత చికిత్సాలయం ఏర్పాటు చేస్తున్నారు. ——

నేడే కలకత్తాకు రాష్ట్రపతి తిరిగిరాక

జకార్తా, డిసెం 18

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఇండోనీషియాలో 12 రోజుల అధికార పర్యటనను ముగించుకొని డిసెంబర్ 19 వ తేదీ శుక్రవారం భారతదేశానికి బయలుదేరుతున్నారు.

ఆ రోజు రాత్రి కలకత్తాలోఉండి డిసెంబర్ 20 వ తేదీ మధ్యాహ్నం రాష్ట్రపతి ఢిల్లీకి తిరిగి వస్తారు.

జావా, బలి ద్వీపాలలో 8 రోజుల పర్యటనను ముగించుకొని రాష్ట్రపతి నిన్న యిక్కడికి తిరిగి వచ్చారు.

భారత విలేఖరులతో ముచ్చటిస్తూ బలి ప్రజల కళాభిరుచిని అభినందించారు. వారి చిత్రాలు చాల బాగుంటాయి. నృత్యాలు, సంగీతం కూడ అద్భుతమైనది. కొద్దిమందిగాక ఆ దీవిలోని ప్రజలందరికీ కళాభిరుచి ఉందన్నారు.

రాష్ట్రపతివద్ద రామాయణ, మహాభారతాల జాటియాకు గ్రంథాలున్నవి. బలి ప్రజల తరఫున బాలి పరిపాలకుడు ఒకాయన వాటినిబహూకరించారు, ...—

వెనుకబడిన తరగతుల విద్యార్థి వసతి గృహ ప్రారంభోత్సవం

మంచిర్యాల, డిసెం 17

మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎం- అర్జున్‌రావు మంచిర్యాలలో వెనుకబడిన తరగతుల విద్యార్థి వసతి గృహమునకు యీనెల 12వ తేదీన ప్రారంభోత్సవం జరిపినారు ఈ హాస్టల్‌కు ప్రభుత్వము నెలకు రు 500 గ్రాంటు ఇస్తుంది- ప్రస్తుతము దీనిలో 25 మంది విద్యార్థులకు ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేయబడినది- ఉన్నత పాఠశాల సహాయోపాధ్యాయులు శ్రీ ప్రసాద్‌రావు హాస్టల్ వార్డన్‌గా నియుక్తులయ్యారు.

ఈ ప్రారంభోత్సవ సమావేశమునకు శ్రీ ఎ- హనుమాన్లు గౌడ్ [మండల కాంగ్రెస్ చైయిర్మన్] అధ్యక్షత వహించారు,

శ్రీ గుండా రాములు [మునిసిపల్ కౌన్సిలర్] మాట్లాడుతూ ప్రభుత్వము యిచ్చిన సౌకర్యములు ప్రజలు సరిగా వినియోగించుకోవాలనీ ఈ వెనుకబడినఆదిలాబాద్‌కు ప్రభుత్వము ఎక్కువ మొత్తము కేటాయించాలనీ కోరారు విద్యార్థులు క్రమశిక్షణఅలవరుచుకోవాలని ఆయన ఉద్బోధించారు

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, డిసెంబర్ 21

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40భక్తిరంజని. 7-00 తె-వా, 7-45 బాపూరావ్: హిందూస్థానీ గాత్ర సంగీతము 7-30 వెంకటేశ్వర సుప్రభాతమ్: ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి 7-50 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా 8-15 హిం-వా, 8-30 సుప్రభాతమ్ సంస్కృత కార్యక్రమము (మద్రాస్‌నుండి రిలే) 8-45 పిల్లలకు కొత్తపాటలు (ఉర్దూ) 9-00 పిల్లల కార్యక్రమము [ఉర్దూ] 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (భ). 1-00 వార్యగోష్ఠి (మద్రాస్ నుండి రిలే) 1-30 టి.ఎస్. చంద్రశేఖరన్: వేణువు 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్ (భ), 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15 కన్నడమున కార్యక్రమము 7.30 సంగీతోత్సవము (మద్రాస్‌నుండి రిలే) 9-00 ఆం-వా, 9-15 ఉ-వా. 9-30 ఆంధ్రనీమాత్యాస్: వయొలిన్ 9-45 సుగమ సంగీత్: సంధ్యా ముఖర్జీ [ఎ.భ], 10-00 బాపూరావ్: హిందూస్థానీ గాత్ర సంగీతము, 10-30 హైదరాబాద్ బి వలె, 11-00వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

9-00టి.ఎస్ చంద్రశేఖరన్: వేణువు నాథతనుమనిశం- చిత్తరంజని [ఆది] త్యాగరాజు శ్రీ సరస్వతీ- ఆరభి [రూపకం] దీక్షితర్ ఇటుసాహాసము- సైంధవి [ఆది] 9-30 ప్రసార సమాప్తి.

30.88మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 బాలవినోదం పిల్లల కార్యక్రమము 3-00 రుక్మాంగద చరిత్రం సంగీత నాటిక [విజయవాడనుండి రిలే], 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00హైదరాబాద్ ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ఏకాదశీ మాహాత్మ్యము హరికథా కాలక్షేపం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 లలిత్ సంగీత్: మల్లాది అన్నపూర్ణ (ఎ.భ). 9-30"సంగీతోత్సవము" (మద్రాస్ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 కె. ఆర్. మాధవి [ఎ.భ], 7-30 'వెంకటేశ్వర సుప్రభాతమ్': ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి (మద్రాస్ నుండి రిలే) 7-50 సంగీత శిక్షణ (హైదరాబాద్ నుండి రిలే). 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సుప్రభాతమ్ సంస్కృత కార్యక్రమము [మద్రాస్‌నుండి రిలే] 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వార్యగోష్ఠి (మద్రాస్ నుండి రిలే) 1-30 బడేగులామ్ అలీఖాన్ [భ], 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 బాలవినోదం పిల్లల కార్యక్రమము [హైదరాబాద్‌నుండి రిలే], 3-00 రుక్మాంగద చరిత్రం సంగీత నాటిక రచన: మెల్టూర్ వెంకటామశాస్త్రి సంగీత నిర్వహణ: విద్వాన్ బాలు భాగవతర్ 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 "సంగీతోత్సవము" (మద్రాస్‌నుండి రిలే), 9-00 ఆం-వా. 9-15 లలిత సంగీతం [ఎ.భ]. 9-30 ప్రకటింపబడును 9-45 సంగీతోత్సవము [మద్రాస్ నుండి రిలే] 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

ప్రకటన నెం. 27.

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ జూడికల్ మినిస్టీరియల్ సర్వీస్ మరియు ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ సర్వీసుల సెంట్రల్ బ్రాంచీలలోని పదవులయందు నియామకము.

రిక్రూట్‌మెంట్ రూలు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమీషన్‌చే 1959 లో జరుపబడు ఎస్. ఎస్. ఎల్ సి. స్టాండర్డు పోటీపరీక్షలలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(I) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్ మరియు ఆంధ్రప్రదేశ్ జూడికల్ మినిస్టీరియల్ సర్వీస్‌లలో లోవర్ డివిజన్ క్లర్కులు.
(ఎ) సెక్యూరిటీ చెల్లించవలసినవి మరియు.
(బి) సెక్యూరిటీ చెల్లించనవసరము లేనివి.

(II) ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ సర్వీస్ యొక్క సెంట్రల్ బ్రాంచీలలో లోవర్ డివిజన్ క్లర్కులు.

(III) ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్ మరియు ఆంధ్రప్రదేశ్ జూడికల్ మినిస్టీరియల్ సర్వీస్‌లలో టైపిస్టులు మరియు స్టెనోటైపిస్టులు. స్త్రీలుకూడా అర్హులే.

వయస్సు:- ముల్కీ సర్టిఫికెట్ పొందనియెడల 1-7-1958 కి 26 సంవత్సరములలోపు వుండవలెను.

ముల్కీసర్టిఫికెట్ పొందినయెడల 1-7-1958 కి 30 సంవత్సరములలోపు వుండవలెను.

నిమ్నతరగతులు, కొండజాతులు, వెనుకబడిన తరగతులకు లేక ఏజన్సీ ప్రాంతములలో ఆదిమనివాసిజాతుల అభ్యర్థుల విషయములో పైన పేర్కొనబడిన వయస్సుపరిమితి వరుసగా 5 సంవత్సరములు సడలింపబడును.

విద్యాయోగ్యతలు:- కాలేజికోర్సుకు అర్హతగలిగి ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసయి యుండవలెను. హెచ్. ఎస్. సి, హెచ్. ఎస్. ఎల్. సి లేక మెట్రిక్యులేషను లేక కనీసమైన మామూలు విద్యాయోగ్యతలు లేక ఏదయిన సమానమైన యోగ్యత. శాశ్వాలికప్రభుత్వోద్యోగులు, వార్ సర్వీస్ అభ్యర్థులు (ఐ. ఎస్. ఎ. వ్యక్తులతోసహా) పూర్వపు బర్మా ప్రభుత్వోద్యోగులు రక్షణశాఖనుండి విరమించబడిన సివిలియన్ వ్యక్తులు సివిల్‌సప్లయీస్ శాఖనుండి తీసివేయబడినవారు లేక పనిచేయుచున్నవారు, భారత ప్రభుత్వపు రేషనింగ్ మరియు సప్లయి డిపార్టుమెంటునుండి తీసివేయబడిన వ్యక్తుల వయసువిషయములో కొంత రియాయతి వుంటుంది. పాకిస్తాన్ నుండి వలస వచ్చినవారు మరియు ఆర్మి, నావి, ఏర్‌ఫోర్స్‌ల నుండి తీసివేయబడిన వ్యక్తుల వయసు, విద్యాయోగ్యతల విషయములో కొంత రియాయితి యివ్వబడును. పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వము నుండి తొలగించబడినవారు (పూర్వపు హైదరాబాద్ ఆర్మినుండి తీసివేయబడినట్టి వ్యక్తులతో సహా) విద్యాయోగ్యతలు కలిగియుండేయెడల దరఖాస్తులు పంపవచ్చును. అట్టివారికి వయసువిషయములో కొంత రియాయతి ఇవ్వబడును.

ప్రభుత్వముచే అంగీకరింపబడి ఎకానమి కమిటియొక్క సిఫారసులు అమలుజరుపుటవల్ల తీసివేయబడిన శాశ్వాలిక ప్రభుత్వోద్యోగులు లేక తీసివేయబడనున్నవారు లేక తీసివేయబడగలమని తలంచినట్టివారు మరియు కమీషన్‌చే ఎన్నికఅయివున్నట్టి అభ్యర్థులకు కొంత వయసు పరిమితి సడలించబడును.

ప్రొమోషను, లేక ట్రాన్స్‌ఫర్ లేక ఖాయములేక ఎక్కువవేతనము కొఱకు యోగ్యతప్రకారముగలట్టి సబార్డినేట్ సర్వీసు అభ్యర్థులు కూడా ఈ పరీక్షకు హాజరుకావచ్చును (అట్టి వారి విషయములో ఎస్.ఎస్.ఎల్. సి స్టాండర్డుయొక్క సాధారణవిద్యాపరీక్ష ఏర్పాటుచేయబడును.)

దరఖాస్తులు 1959 జనవరి 17 తేది శనివారములోపు కమీషన్ కార్యాలయమునకు అందునట్లు పంపవలెను.

పూర్తివివరములు మరియు దరఖాస్తుఫారములను, పదవి యొక్క పేరు తెలుపుచూ వ్రాతపూర్వకముగా కోరుచూ జానివెంట సరిపోయిన స్టాంపులు మరియు అడ్రసుకవరు పంపేయెడల సెక్రెటరి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమీషన్ హైదరాబాద్ (దక్కన్) నుండి పొందవచ్చును. కవరు జతపరచకుండా కోరినట్టి దరఖాస్తులు పరిశీలింపబడవు.

నోటు :- స్వంత అడ్రసుగల కవరు 9" పొడవుసైజులోవుండి, 15 న.పై. విలువగల స్టాంపుకలిగి యుండవలెను.

గొప్ప వేలం అమ్మకము

గుల్జార్ హౌజ్, హైదరాబాద్‌నందు మనుజామిలా దేవిడికి అనుకొని మెయిన్ రోడ్‌లో గల 14 డబుల్ మరియు సింగల్ అంతస్తు బంగ్లాలు 1959 డిసెంబర్ 21 వ తేది ఆదివారం ఉ॥ 10-30 గం॥ వేలం వేయబడును.

శంకర్ కోఠివద్ద మిడిల్ స్కూల్ ఉర్దూషరీఫా యెదుటగల రెండంతస్తుల బంగ్లా అదేరోజు సా॥ 4-00 గంటలకు వేలం వేయబడును.

సంప్రదించండి :-

రాయల్ ఆక్షనీర్స్ (రిజిస్టర్డు)

సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్,
సుల్తాన్ బజార్, హైదరాబాద్ ఫోన్: 4544.

(A. A.)

పసందైన 18 వ సంయుక్త వారము.

వివాహితులకు శుభవార్త! ఉత్తమ వినోద చిత్రము.

అనుపమ వారి

"తలాఖ్"

ప్యాలెస్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30 మరియు 9-30 గం॥

ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

అద్భుతమైన 6 వ సంయుక్త వారము

అమియా చిత్రావారి

* డివెక్టివ్ *

తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, కె.ఎన్. సింగ్, దేశిఇరాని, ధుమల్, జానీవాకర్.

దర్శకత్వం: శక్తిసామంత్. సంగీతం: ముకుల్ రాయ్.

రాయల్ హైదరాబాదు, లిబర్టి హైదరాబాదు, మనోహర్ సికింద్రాబాదు

నేడు 3 ఆటలు:- 3-30, 6-30 మరియు 9-30

శ్రీరామ్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

చిదంబర రహస్యం



నేనొక సివిల్ ఇంజనీర్ని. మా నాన్నగారు ఏదో సామాన్య గుమాస్తా ఉద్యోగం చేస్తూండేవారు. బోలెడంత ఖర్చయిన నా ఇంజనీరింగు విద్యకు మా నాన్నగారు డబ్బు ఎక్కడనుంచి ఎలా తెచ్చేవారో నాకో చిదంబర రహస్యంగానే ఉండేది. సరిగ్గా అయిదేళ్ల క్రితం ఒకనాడు నా మొట్టమొదటి జీతపు చెక్కు నేను ఇంటికి తెచ్చాను. అప్పుడు నాన్నగారు చెప్పారు కథేమిటో! అంత క్రితం ఎప్పుడో ఆయన అమ్మ నగలన్నీ అమ్మేసి, ఆ డబ్బుతో జాతీయ పొదుపు సర్టిఫికేట్లు కొని దాచారట. ఇంతే కాకుండా అంతలో కొంత నిత్యమూ పొదుపు చేసి, ఈ సర్టిఫికేట్లలో పెట్టుబడి పెట్టేవారట. నేనుకూడా అలాగే పొదుపు చేయాలని ఆయన ఆనాడు నాకు చేసిన హితబోధ విని, ఆ ప్రకారం ఆచరించినందుకు ఈనాడు నేనెంతో సంతోషిస్తున్నాను. విదేశాలకు వెళ్లి ఉన్నత విద్య అభ్యసించడానికి చాలినంత సొమ్ము కూడింది నా దగ్గర ఇప్పుడు!

ప్రభుత్వం జారీచేసే జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేట్లు మెదలైన చిన్న,మొత్తాల పొదుపు పథకం తాలూకు ఇతర హామీ పత్రాలలోనూ పెట్టుబడి పెట్టిన డబ్బు కొద్దిట్లో పెట్టుబడి మీద వడ్డీతో సహా తిరిగి వస్తుంది. ఈ విధంగా లభించే వడ్డీపై పన్నుల కూడా వదులుతుంది. అందుమూలంగా భవిష్యత్తులో మీ సుఖం మీరు చూసుకొ

నేటి రాత్రి నేటి రాత్రి

చలనచిత్ర చరిత్రలో ఎన్నడూ తెరనలంకరించని అద్భుత చిత్రము.

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

ఫోన్: 6555.

ప్రతిరోజు 2 ఆటలు: 5-0 & 9-15 గం॥
ఆదివారము ఉ॥ 10-0 గం॥ ప్రత్యేక ఆట.

ప్రవేశరుసుము:- రు. 3/50 మరియు రు. 3/- లకు మాత్రము.

ప్రతి రోజు ఉ॥ 11-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.

రు. 3/50, 3/-, 1/80 టి॥ న. పై. 90/-

నేటి రాత్రి నేటి రాత్రి

పక్షిరాజా వారి * ఆజాద్ *

మినర్వా- సికింద్రాబాద్,

(Cima) నేడు 3 ఆటలు; 3-30, 6-30 మరియు 9-30 గం॥

అణుప్రయోగాలకు స్వస్తిచెప్పాలి

జకార్తా బహిరంగసభలో డా॥ రాజేంద్ర ప్రసాద్, డా॥ సుకర్నోల విజ్ఞప్తి

జకార్తా, డిసెం 19

భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో నిన్న యిక్కడ రాష్ట్రపతి ఇండోనీషియా పర్యటన ముగించబడిన సందర్భంగా ఏర్పాటయిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అణుప్రయోగాలకు స్వస్తి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ యుద్ధం అణు ఆయుధాల ఉపయోగాలను నివారించడానికి ప్రయోగాత్మకమైన చర్యల్ని గయికొనాలని డా॥ ప్రసాద్ అన్నారు.

మహాత్మాగాంధీ యిప్పటికీ జీవించి ఉంటే న్యాయానికై అహింసాత్మకంగా ఆయన చేసినకృషిని అణుప్రయోగాల విషయంలో కూడ కొనసాగించి ఉండేవారని ఆయనన్నారు.

మనిషి స్వేచ్ఛగా ఉంటూ ఆకలిని తీర్చుకోవాలనే కోరుకొడాని సుకర్నో అన్నారు అసలు మనిషికీ మనిషికీ మధ్య యుద్ధం ఎందుకురావాలి? అని ఆయన ప్రశ్నించారు.

ఉభయదేశాల మైత్రిపై డా॥ ప్రసాద్, సుకర్నోలు ప్రసంగిస్తుండగా 50వేలమంది ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

ఆసియా దేశాలలో ఐక్యతను పరిపోషించాలనీ, ఆసియా ప్రజల్ని విభజించే ప్రతి ప్రయత్నాన్నీ భగ్నం చేయాలనీ సుకర్నోఅన్నారు. నేడు ఆసియా యేగాక మొత్తంమానవజాతి అంతా ఒక్కటేనని డా॥ సుకర్నో అన్నారు.

గోవానాయకు రాలు డిసౌజా విడుదల

బొంబాయి, డిసెం 19

బొంబాయిలోని గోవా అశ్రమం వ్యవస్థాపకురాలు,గోవాలోని ప్రముఖ సంఘ సేవికఅయిన శ్రీమతి లారా డిసౌజానుపంజిపోలీసు కస్టడీలో 29 రోజులుంచిన తరువాత డిసెంబర్ 4వ తేదీన పోర్చుగీసు పోలీసులు విడుదల చేశారు.

స్వంతపనిమీద స్వగ్రామానికి వెళ్ళగా డిసౌజా అరెస్టు చేయబడింది.

ఆయుర్వేద వైద్య శిక్షణ తరగతులు

హైదరాబాద్, డిసెం 19

హైదరాబాద్ (లింగంపల్లి) లో ఆయుర్వేద కళామందిరమునందు శ్రీ పండిత రామానుజస్వామి పర్యవేక్షణలో ఆయుర్వేద వైద్యుల శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలుస్తున్నది. కొద్ది అనుభవముతో వైద్య వృత్తి చేసుకొనుచు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చుచున్న వైద్యులందరికి పై శిక్షణ తరగతులు చాల ఉపయోగపడును. ఇట్టి శిక్షణ లోగడ ఒకసారి వరంగల్ లో జరిగియుండెను. దాని ప్రోత్సాహము వల్లనే ఈనాడు వరంగల్ లో ఆయుర్వేదకళాశాల స్థాపించబడినది. ఇట్టి స్వల్పకాల శిక్షణలు ప్రతి జిల్లా కేంద్రములయందును ప్రారంభించబడి ఆ ప్రాంత వైద్యులకు శాస్త్రవిజ్ఞానం కలిగించుట చాల అవసరమనియు, ప్రధాన కార్యక్రమమనికూడా తెలంగాణ ఆయుర్వేద వైద్యమండలి అధ్యక్షులు ఆయుర్వేదవిశారద శ్రీ పి.టి. వేంకటాచార్యులు ప్రకటన చేయుచున్నారు.

తెలంగాణ వైద్యుల రిజిస్ట్రేషను

హైదరాబాదు, డిసెం 19

తెలంగాణ వైద్యమండలి కార్యవర్గము మరియు స్థాయిసంఘ సమావేశము యీనెల 16వ తేదీ సాయంత్రము హయిదరాబాదులో డా॥ నాగన్న ఎం. ఎల్. ఏ. గృహములో జరిగినది. వైద్యుల రిజిస్ట్రేషన్ విషయమును, తెలంగాణాలో మండలి ప్రచార విషయములు చర్చించబడెను. ఈ సమావేశమునకు మండలి ఉపాధ్యక్షులు డా॥ నాగన్న అధ్యక్షత వహించిరి. ఈ సంఘమునకు అధ్యక్షులుగ ఉన్నవారు యింతవరకు సంఘ కార్యకర్తమారులలో ఆసక్తి చూపించకపోగా సంఘానికి అభివృద్ధి నిరోధకముగ ఉన్నందున వారిని తొలగించి మండలిస్థాపనకు, మండలి అభివృద్ధికిని ప్రధాన వ్యక్తులును అయి తెలంగాణ వైద్యులఅభివృద్ధికొరకు నిరంతర సేవ చేయుచున్న ఆయుర్వేద విశారద శ్రీ పి-టి. వేంకటాచార్యులను తెలంగాణ ఆయుర్వేద వైద్యమండలికి అధ్యక్షులుగ ఏకగ్రీవముగ ఎన్నుకొనుట జరిగినది. మండలికి యింతవరకు సంయుక్తకార్యదర్శిగఉన్న కవిరాజ కె- శ్రీనివాసస్వామి ప్రధాన కార్యదర్శిగఎన్నికయినారు. వైద్యుల అభివృద్ధికి సంబంధించిన భావి కార్యక్రమమును సూచిస్తూ ఒక ప్రణాళికను తయారుచేసి రాబోవు శాసన సభా సమావేశంనాటికి ప్రభుత్వమునకును శాసన సభ్యులకును అందచేయుటకు నిర్ణయించబడింది. ప్రణాళిక చిత్తుకాపీని సమావేశంఆమోదించినది

సుమారు 12 సంవత్సరముల నుండి తెలంగాణాలో వైద్యుల రిజిస్ట్రేషన్ నిలిచిపోయినందున యీ విషయములో మండలి అధ్యక్షులు శ్రీ వెంకటాచార్యులు డా॥ నాగన్న (ఎం. ఎల్. ఏ.)ల కృషిఫలితముగా కొద్దిరోజులలో తెలంగాణాలో వైద్యుల రిజిస్ట్రేషన్ కొరకు ఇంటర్వ్యూలు ప్రారంభించుటకు ప్రభుత్వము అంగీకరించినట్లు కూడ తెలియుచున్నది.

తన వర్గంపై కృశ్చేవ్ చెప్పిందంతా నిజమే

మాజీ ప్రధాని మార్షల్ బుల్గానిన్ ఒప్పుకోలు

మాస్కో, డిసెంబరు 19

కృశ్చేవ్‌చే యిటీవల నే ప్రధాని పదవినుండి తొలగించబడిన మార్షల్ బుల్గానిన్ నిన్న మాస్కోలో జరిగిన సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ పార్టీ వ్యతిరేక వర్గంపై కృశ్చేవ్ చెప్పినదంతా నిజమేనని అన్నట్లు మాస్కో రేడియో పేర్కొన్నది.

పార్టీవర్గం వ్యతిరేక పార్టీ 20వ మహాసభ నిర్ణయాల్ని వ్యతిరేకిస్తూ వచ్చిందని బుల్గానిన్ పేర్కొన్నాడు. మాలంటాన్‌కు పరిశ్రమలు, వ్యవసాయం గురించి ఏమీ తెలియదనీ, కాగ్నోవిచ్ పనిని అడ్డగిస్తుండేవాడనీ, మాజీ ప్రధాని మాలెంకోవ్ ఏ చెడ్డ పని అయినా చేయగలవ్యక్తిఅనీ, ప్రతిధానిగా తాను యీపార్టీ వ్యతిరేకవర్గానికి నాయకుడనయ్యానని బుల్గానిన్ పేర్కొన్నాడు. 1957 లో వీరు, పెపిలావ్ నెలకొల్పిన వర్గంలో తాను చేరినాననీ, వారు తన కార్యాలయములో సమావేశమై తమ కుట్రల్ని గురించి చర్చించుకొనేవారనీ బుల్గానిన్ వెల్లడించాడు.

పార్టీ మహాసభ ప్రారంభమైనప్పుడు మూడురోజుల క్రితం మళ్ళీ కృశ్చేవ్ యీపార్టీ వ్యతిరేక వర్గాన్ని దుమ్మెత్తిపోశాడు.

విశాఖపట్నం జిల్లా కమ్యూనిటీ నిధి

గవర్నరు ప్రారంభోత్సవం

విశాఖపట్నం, డిసెం 19

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, డిసెంబరు 11 వ తేదీన జరిగిన సభలో జిల్లా కమ్యూనిటీనిధికి ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా కమ్యూనిటీనిధి ఎక్స్ అఫీషియో అధ్యక్షుడుఅయిన జిల్లా కలెక్టరు, గవర్నరుకు స్వాగతంచెప్పి నిధి ఉద్దేశాలను వివరించి, విరివిగా విరాళములు ఇవ్వవలసిందని ధర్మదాతలకు విజ్ఞప్తిచేశారు. ఈ నిధి విశాఖ జిల్లాలో సాంస్కృతిక, విద్యా, వైద్య సాంఘిక సేవా సంస్థల అభివృద్ధికి వినియోగించబడుతుంది. నిధి గౌరవ కార్యదర్శి శ్రీ పి. నరసింగరావు నివేదిక సమర్పించారు. గవర్నరు తమ ప్రసంగంలో నిధిని ప్రారంభించిన విషయాన్ని చాలా మెచ్చుకొని, అనతికాలంలో యిటువంటి నిధులు యితర రాష్ట్రాలలో కూడా ప్రారంభం కావాలని ఆశించారు. నిధికి విరాళాల వసూళ్ళు, పన్నుల భారంవంటివి కావనీ, ప్రజలను బాధించటం అసలే కాదనీ ప్రతివారు నిధికి విరాళములిచ్చి,సాంఘిక సేవలో తమ వంతు బాధ్యతలను వహించాలనీ ఆయన విజ్ఞప్తిచేశారు. వినోబాజీ మాచించిన సర్వోదయ పాత్ర-సూత్రాన్ని గ్రహించి, సంఘాభివృద్ధికి కృషిచేయవలసిందని గవర్నరు కోరారు.

నిధి ఉపాధ్యక్షులు బి. సి. హెచ్. నారాయణమూర్తి, భారత ప్రభుత్వ కంపెనీ లాకమీషన్ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం సందేశం చదివారు- శ్రీ విశ్వనాథం రూ. 25 లు విరాళం పంపారు. యావజ్జీవ సభ్యులుగా చేరినవారి పేర్లను శ్రీ నారాయణమూర్తి చదివారు.

స్థానికవార్తలు

సహకార, గృహ, నిర్మాణ శాఖా మంత్రి నవాబ్ మెహిదీనవాజ్ జంగ్ డిసెంబర్ 29 వ తేదీ విజయవాడనుండి ఉ. 9 గం. లకు బైలుదేరి అమరావతి మీదుగా గుంటూరు వెళ్తారు. సా. 6 గం. విజయవాడవచ్చి జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదుకు బయలుదేరి వస్తారు.

.....

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి డిసెంబరు 21 వ తేదీ రాత్రి 9-25 గం. కు నెల్లూరుకు బైలుదేరుతారు. ఆత్మకూరు, కర్నూలు ప్రాంతాలు సందర్శించి, తిరిగి 25 వ తేదీ ఉ. 7.14 గం. కు హైదరాబాదు చేరుతారు.

— —

ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్‌లో జరిగే వాణిజ్య పరిశ్రమల ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశానికి డిసెంబర్ 22 వ తేదీ సాయింత్రం 6 గంటలకు వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

....—

భారతదేశ అభివృద్ధిపట్ల అమెరికాలో శ్రద్ధ

ఎక్కువవుతున్నట్లు డా॥ ఆర్థర్ ఫంక్ వివరణ

(స్వ.వి) గుంటూరు, డిసెం 19

ఇండో-అమెరికా మైత్రీసంఘం యాజమాన్యాన జరిగిన మహాసభలో అమెరికా సమాచారశాఖ అధికారి డాక్టరు ఆర్థరు ఫంక్ మాట్లాడుతూ, అమెరికాలో ప్రాథమికవిద్య నిర్బంధంగా బోధింపబడుతుందనీ అమెరికా రాజ్యాంగ చట్టంక్రింద అన్నిహక్కులకు రక్షణ భద్రతలున్నవనీ అన్నారు.

సభకు హిందూకళాశాల శాస్త్రాలిక ప్రిన్సిపాలు శ్రీ చారు గోవిందరావు అధ్యక్షత వహించారు.

ఇండో,అమెరికన్ మైత్రీ సంఘం అధ్యక్షులు శ్రీ పి.మృత్యుంజయరావు స్వాగత వచనాలు పలికారు.

అమెరికాలోని విద్యాసంస్థలలోగల రంగు వివక్షతనుగూర్చి, నీగ్రోలకు ప్రత్యేకంగాఉన్న విద్యాలయాలను గూర్చి మాట్లాడుతూ డాక్టర్ ఫంక్, సుప్రీంకోర్టు ఉత్తరువుల దృష్ట్యా, పరిస్థితులు చక్కబడగలవని శాంతిశిస్తున్నామనీ 10 రాష్ట్రాలలో మాత్రం నీగ్రోలకు వేరే విద్యాలయాలున్నవనీ, కాని అవి బ్రహ్మాండంగా అభివృద్ధిఅయినవనీ అది నిజంగా సంతోషించవలసిన విషయమనీ అన్నారు.

శ్రీ రాజరత్నం వందన సమర్పణతో సభ ముగిసింది.

అనంతరం రోటరీ క్లబ్ సమావేశములో గూడా డాక్టరు ఫంక్ ఉపన్యసించారు.

సమావేశానికి రోటేరియన్ డాక్టర్ సి. హనుమంతరావు అధ్యక్షత వహించారు.

రోటేరియన్ శ్రీ పి.మృత్యుంజయరావుడాక్టర్ ఫంక్‌నుపరిచయంచేశారు

డాక్టర్ ఫంక్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలపట్ల భారతదేశం సాగిస్తున్న అభివృద్ధిపట్ల అమెరికాలో శ్రద్ధాసక్తులు ఎక్కువైనవనీ, అది చాలా శుభసూచకమైన విషయమనీ అన్నారు.

రోటేరియన్ శ్రీ టి. కోటేశ్వరరావు అతిథులను పరిచయంచేశారు.

రోటేరియన్ శ్రీ ఎం. హనుమంతరావు వందనసమర్పణతో సభముగిసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

రిజిస్టరైన ఎలేక 1 వ తరగతి కంట్రాక్టర్లు వద్ద నుండి దిగువపనికి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	వివరములు	కంట్రాక్టు మొత్తం	చలానా రూపంలో బయానా ధనం	పనిపూర్తి చేయు కాలపరిమితి	టెండరు స్వీకరించు తుది తేది గడువు
1.	మహబూబునగర్ జిల్లాలో ఆర్. డి. యస్. మెయిన్ కాలువకు 42 వ మైలులో 2208 పైప్ వద్ద ఆర్. సి. సి. అడ్డీడెక్టు నిర్మాణం	రు. 5 లక్షలు	రు 12,500	1959 జూన్ 15 వ తేది	1958 డిసెంబరు 30 వ తేదీ సా. 3 గం.

గమనిక:- 1. కంట్రాక్టు-లంప్‌సమ్.
2. టెండరు పత్రములు, యితర వివరములు, ఆఫీసు పనిచేయు కాలములో తెలంగాణా యిరిగేషన్ ప్రాజెక్టుల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయంలో లభించగలవు

సూపరింటెండింగ్ ఇంజనీర్

పి. డబ్ల్యు. డి., టి. ఐ. పి. సర్కిల్

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

1959 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

(కళాకారుల పోటీలు)

అల్లిక, ఎంబాయిడరీ, ఇండస్ట్రియల్ డిజైనింగ్, పువ్వుల తయారి, రంగోలి, చర్మకారాది వృత్తుల నైపుణ్యము, ఆట వస్తువుల తయారి, లక్క పని, క్లాత్ ప్రింటింగ్, వడంగము, కంసాలి పని, బొట్లు తయారి, చెప్పులు చేయుట, చేనేత వస్త్రముల అద్దకము, కంబళ్ళు నేయుట, నూలు వడకుట, కుండలు, కేన్ పని, చెరుకు మరియు చాపలు చేయుట మున్నగు పరిశ్రమలలో ఎగ్జిబిషన్ వారు పోటీలు జరిపెదరు. యెంట్రీలు పంపుటకు 31-12-1958 ఆఖరు తేది. పోటీలు జరుపు తేదీలు తదుపరి ప్రకటించెదరు. అల్లిక మరియు ఎంబాయిడరీలకు దరఖాస్తు ఫారములు, అసిస్టెంట్ మహిళా సంక్షేమాధికారి/ ఆఫీసర్ ఇన్‌ఛార్జి జిల్లా సోషల్ సర్వీసు బోర్డు నుండి పొందవచ్చును. ఇతర పోటీలకు దరఖాస్తు ఫారములు, ఎగ్జిబిషన్ కార్యాలయము నుండి పొందవచ్చును.

నాల్గవ అఖిల భారత చేతివృత్తుల వారం

శనివారం 20వ డిసెంబర్ 1958 పగలు 2-30నిముషాలకు ఎగ్జిబిషన్ మైదానంలో వృత్తికళాకారుల సభ బహుమతుల పంపకం జరుగుతుంది.

వ్యవసాయ మంత్రి పి. తిమ్మారెడ్డి ఈ సభను ప్రారంభించుటకు దయతో అంగీకరించారు.

ప్రదర్శనను దర్శించి ఈ తుదిరోజు లభించే రూపాయికి 10 నయాపైసల రిబేటును పొందండి!

న్యూ సైన్సు కాలేజి

నారాయణగూడా, హైదరాబాదు (ఎ. పి.)

ప్రియూనివర్సిటీ సైన్సు నవంబర్, సెప్టెంబర్ సెషన్‌కు ఈ దిగువ కాంబినేషన్‌లలో ప్రవేశము లభించ గలదు:-
1. ఫిజికల్ సైన్సెస్ & మాథమెటిక్స్.
2. ఫిజికల్ సైన్సెస్ & బయోలాజికల్ సైన్సెస్.

(సి. సుదర్శన్)
ప్రిన్సిపాల్

నేడు 2-30 గంటలకు విడుదల

మహా ప్రొడక్షను

శ్రీ గౌరి మాహాత్మ్యం

(తెలుగు)

నటవర్గము: ఎన్. టి. రామారావు, శ్రీరంజని, రేలంగి, మక్కామల, సీత, సూర్యకాంతం, బాలకృష్ణ.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు:- 2-30, 6-00, మరియు 9-30 గం

అతిత్వరలో

వినోదావారి దేవదాస్ (తెలుగు)

తా: నాగేశ్వరరావు, సావిత్రి, ఎస్. వి. రంగారావు.

ఉదయ శ్రీ పిక్చర్స్ విడుదల.

Edited Printedand Published by N. Naotham Reddy M. A. for the GolkondaPublication Ltd at the Golkonda Press Hyderabad (A. P.)

నేటి రాత్రి నేటి రాత్రి

ఆలుమగలు చూచి ఆనందించవలసినఆదర్శ చిత్రము.



జయంతి పిక్చర్సు వారి

పెళ్లినాటి ప్రమాణాలు

నట వర్గము:- నాగేశ్వరరావు, జమున, రంగారావు, రాజసులోచన, ఆర్. నాగేశ్వరరావు, రమణారెడ్డి.

దీపక్ మహల్ హైదరాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

ప్యారడైజ్ టాకీసులో "విజల్ ఆన్ సీస్" తెలుగు రీలు చూపబడును.

రాజరాజేశ్వరి - వరంగల్.

ఆటల సమయములు:- 2-15, 6-00, 9-30 గంటలకు.

నవయుగ రిలీజ్.

(Cima)

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రభా ప్రొడక్షన్స్ వారి

* ఆడపెత్తనం *

(తెలుగు)

తా: అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి, కన్నాంబ, రాజసులోచన, గుమ్మడి.

కమల్ - హైదరాబాదు.

(Cima) (యస్. యన్. ఎ. పి. రిలీజ్)

నేటి రాత్రి నేటి రాత్రి

ముల్క్‌రాజ్ భాక్రి వారి

* రాజసింహాసన్ *

తారాగణం: అమిత, మహిపాల్, చంద్రశేఖర్, సుందర్.

దర్శకత్వం: సుందర్‌కుమార్.

చిత్రా - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Cima) అమర్ పిక్చర్స్ విడుదల.

ఇంపైన 14 వ సంయుక్త వారము

కుటుంబములకు అత్యుత్తమ ఆకర్షణీయ చిత్రము.

నేడే తప్పక చూడండి.

సంగీతా వారి ఇంటి గుట్టు

నటవర్గము: సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన, పుష్పవల్లి, గుమ్మడి, ఆర్. నాగేశ్వరరావు, సూర్యకాంతం, మహంకాళి వెంకయ్య.

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య. సంగీతం: ఎమ్. ఎస్. ప్రకాశ్.

ఒకే పర్యాయము:

రీగల్ హైదరాబాద్. శ్రీకాయ్ బొల్లారం.

నేడు 3 ఆటలు: 2-45 6-00 మరియు 9-30 గం॥

మరియు సుందర్ - ఖమ్మం. నాగేశ్వర్ - కొత్తగూడెం. మార్కండేయ - వరంగల్.

(Trupix) రాధాకృష్ణ - మహబూబ్‌నగర్ భ్రమియా విడుదల.